THE ANDHRA PATRIKA -MADRAS.

అంధ్రగ్రంథపాల పుస్తకములు

శ్రీ భగవద్గీత—కో. వా. విశ్వేశ్వరరావుగారు	4—0—0
ఆంధ్ర వాఙ్మయ చరిత్ర—కో. వా. విశ్వేశ్వరరావుగారు	2—0—0
పండితారాధ్య చరిత్ర—పా. సోమనాథుడు	5—0—0
భగవద్గీత (సంస్కృతము)—టి. రామారావుగారి వ్యాఖ్యానముతో 1-వ సంపుటమాత్రమే ఉన్నది. సంపుటము 1-కి	1—8—0
ఆలియరామ భూపాలుడు—టి. శివశంకరంగారు	1—0—0
(భీష్ముడు వాఙ్మయము)—పా. పిచ్చిరెడ్డిగారు (Old copy)	1—0—0

ఆంధ్రపత్రిక

కృషీవల విజయము	0—8—0
విగుద్ధ భారతము—సం. వెంకటశర్మగారు	0—8—0
టోలికోద్ధారము—(ప్ర) కేసూరి శర్మగారు	0—4—0
మానవ స్వత్వములు—థామస్ పెయిన్	0—4—0
సుభోధారతము (ఉద్యోగపర్వం)	1—0—0

పోస్టింగు, పోస్టేజి ప్రత్యేకము.
(రైల్వే పార్శలుగా పంపవలసినవో దగ్గర రైల్వేస్టేషను తెలుపవలయును.)
మా నేజరు, ఆంధ్ర గ్రంథ మాల.
7, తంబుచెట్టి వీధి జి. టి. మదరాసు.

Regd. No M, 1118 సంపుటం 39. సంచిక 20 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 21—4—1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

రాయలసీమ క్షామబాధితులగేవరకూ ప్రజలు ప్రభుత్వంతో పోరాడతారు

కాశ్మీర్ సమస్య పరిష్కారం కావచ్చునే గ్రాహం ఆశాభావం

ఇప్పటివరకూ తన కృషి విఫలమైనదనే కొత్త నివేదికలో అంగీకరించే సూచన

న్యూయార్కు, ఏప్రిల్ 19: కాశ్మీరు రాయబారాల విషయమై డా॥ గ్రాహం వచ్చేవారం భద్రతామండలికి నివేదిక సమర్పించబోతున్నారు. నిర్వీర్యీకరణ సమస్య విషయమై పాకిస్థాన్ భారతదేశాలమధ్య వచ్చిందం కుదర్చడానికి తాను చేసిన కృషి విఫలమయిందని ఈ నివేదిక అంగీకరిస్తుందని తెలుస్తున్నది.

తన కృషి విఫలమయినట్లు యిదివరకు రెండుసార్లు డా॥ గ్రాహం నివేదించారు. ఈసారుగూడ యిట్టి వైఫల్యమునే ఆయన అంగీకరిస్తున్నప్పటికీ దానిలో ఆశాభావముద్యోతకమవుతున్నదని డా॥ గ్రాహం కార్యాలయానికి సన్నిహితులయినవారు అంటున్నారు. ఐక్యరాజ్య సమితి ప్రతినిధి యొకడు కృషి చేసినట్లయితే ఉత్తరోత్తర రాజకీయ పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని, ఈ ఆశాభావానికి కారణాలను నివేదిక వివరించి.

ఆశాభావానికి వారు చెప్పేవి ఇవి: ఇటీవల రాయబారాలు నడుస్తున్నప్పుడు ఒకానొక దశలో తక్షణము యుద్ధవిరామ గీటునుండి తన సైన్యమును చాలావరకు తగ్గించుకోడానికి అంగీకరించింది. కాని భారతదేశం తన సైన్యాలను చాలావరకు తగ్గించుకోడానికి కాశ్మీరు ఆర్థిక, పరిపాలనా సంబంధములయిన కారణాలకుగాను అంగీకరించలేదని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. 'యుద్ధవిరమణ గీటునుండి భారతసేనలలో చాలా భాగం ఉపసంహరించుకుంటే పరిహద్దు ప్రాంతములయందలి కాశ్మీరులలో భీతావహం వ్యాపించవచ్చు. ఈ భీతావహంవల్ల వారు తమ యిండ్లు వాకిళ్లు వదలిపెట్టి అధిక సంఖ్యాకులుగా లోయలోనికి రావచ్చు. అప్పుడు బహుకష్టస్థితి యేర్పడుతుంది. పునరుద్ధరణ శాఖవారు ఈ శరణార్థుల సమస్యను పరిష్కరించడం దుర్ఘటమవుతుంది. ఇంతేగాక భారతదేశానికులను తగ్గించివేటయితే పరిహద్దు ప్రజల ఆర్థికస్థితి తారుమారు అవుతుంది. కనుక ప్రస్తుత ఆర్థిక పునరుద్ధరణ కార్యక్రమం పూర్తి అయ్యేవరకు భారతసైన్యాలను చాలావరకు తగ్గించకూడదు" అని కాశ్మీరు ప్రభుత్వం భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. ఈ సమస్యపై కాశ్మీరు తన అభిప్రాయాన్ని అంగీకరించేటట్లు భారత ప్రభుత్వం ప్రోత్సహించగలిగినట్లయితే కాశ్మీరు నిర్వీర్యీకరణం విషయమై సంప్రదింపులకాలంలో ఇండియా పాకిస్థాన్లమధ్య వచ్చిందం కుదరుతుందని ఈ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

కనుక తన కృషి విఫలమయిందని ఈ మూడో నివేదికలో డా॥ గ్రాహం తెలిపినా ఉత్తరోత్తర ఉభయదేశాల ముఖ్య వచ్చిందం కుదిరే అవకాశమున్నదనే ఆశాభావంగూడా నివేదికలో గంటుందని అంటున్నారు.

తాత్కాలిక స్పీకరు అధ్యక్షుల నియామకం

పి. టి. రాజన్ అసెంబ్లీకి: డా॥ చెరియన్ కౌన్సిలుకు

మదరాసు, ఏప్రిల్ 19: మదరాసు గవర్నరుగారు శ్రీ పి. టి. రాజన్ యం. యల్. ఎ. గారిని మదరాసు లెజిస్లేటివు అసెంబ్లీకి తాత్కాలిక స్పీకరుగను, డాక్టర్ పి. వి. చరియన్ గారిని లెజిస్లేటివు కవున్సిల్ తాత్కాలిక అధ్యక్షుడుగను నియమించారు. 21 తేదీ సోమవారం ఉదయం 7 గంటలకు గిండీలోని రాజ్ భవన్ వద్ద ఈ ఉభయుల ప్రమాణ స్వీకరణ జరుగుతుంది.

తెనాలివద్ద రైలు ప్రమాదం

రాకపోకలకు ఆటంకం

విజయవాడ, ఏప్రిల్ 20: నుంటూరు నుంచి తెనాలి వస్తున్న సరుకు బండి, తెనాలి స్టేషనులో నిలిచివున్న ఒక లైట్ ఇంజనుకూ, వాటర్ టాంకుకూ గుద్దు కొన్నందున విజయవాడ మద్రాసులమధ్య రైళ్ళ రాకపోకలకు ఆటంకం కలిగినట్లు తెలిసింది. ప్రాణాపాయం ఏమీ లేదనికూడా తెలిసింది.

నిన్న రాత్రి మద్రాసులో బయలుదేరి ఈరోజుదయం 5-80కు ఇక్కడికి చేరవలసిన కలకత్తా మెయిలు సుమారు 6 గంటలు ఆలస్యంగా వస్తున్నట్లు ఈ ఉదయం స్థానిక రైల్వే అధికారులు తెలిపారు. ఈ బండి తెనాలి స్టేషనులో ఆగిపోయింది.

ఈ మధ్యాహ్నం మద్రాసు సెంట్రల్ స్టేషన్ ఎన్క్వైరీ ఆఫీసువారు తెలిపిన దాననుబట్టి, ఈ సాయంత్రం ఇక్కడికి చేరవలసిన కలకత్తా జనతా ఎక్స్ప్రెస్ దాదాపు 4 గంటలూ, గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్ దాదాపు 6 గంటలూ, బెజవాడ పాసెంజరు దాదాపు 3-30 గంటలూ ఆలస్యంగా వస్తున్నట్లు తెలిసింది.

కుటీరపరిశ్రమల వస్తువుల వాడకం

హైదరాబాదు, ఏప్రిల్ 19: ప్రభుత్వ కార్యాలయాలన్నీ సాధ్యమైనంతమట్టుకు స్థానిక కుటీర పరిశ్రమలలో తయారైన వస్తువులనే వాడాలని పంస్థాన కుటీరపరిశ్రమల సలహా సంఘం వారు సిఫార్సు చేశారు.

నేపాల్‌కు 15 కోట్ల ఋణం

భారతప్రభుత్వంతో రాయబారాలకు నేపాల్ మంత్రుల ఢిల్లీ ప్రయాణం

భాట్మండు, ఏప్రిల్ 19: ఇండియా ఇవ్వజూపిన 15 కోట్ల రూపాయల ఋణం విషయమై భారతప్రభుత్వంతో రాయబారాలు జరపడానికిగాను నేపాల్ ప్రభుత్వ ఆర్థికరక్షణ దేశాంగశాఖ మంత్రులు రేపు ఇక్కడినుండి ఢిల్లీ వెళ్లితున్నారు ఈ ఉభయ దేశాలకు సంబంధించిన ఇతర సమస్యలపైకూడా వారు భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతారు.

నేపాల్ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడే నిమిత్తం 15 కోట్లరూపాయల ఋణం ఇవ్వడానికి సంసిద్ధంగా ఉన్నట్లు భారత ప్రభుత్వం ఈ ఏడాది జనవరి నెలలో సూచించివుంది. ఈ సూచనను నేపాల్ మంత్రివర్గం నిన్న అంగీకరించింది. ఈ ఋణంలో కొంతభాగం కొక్కం రూపంగాను, మరికొంతభాగం పరకులు సాంకేతిక సహాయం రూపంగాను ఇవ్వబడుతుందని తెలుస్తున్నది. ఈ మొత్తం అంతా ఒక్కమాటకాకుండా పరుసగా కొన్ని సంవత్సరాల కాలంలో ఇవ్వబడుతుందట. ప్రస్తుతం ఢిల్లీకి వెళ్లుతున్న నేపాల్ మంత్రులు రాయబారాలు ముగించుకుని ఒకటంబకపై సంతకాలు చేసి తిరిగి రాగలరని కూడా తెలుస్తున్నది.

రక్షణ శాఖామంత్రి జనరల్ కెయిజక్ మంషేర్ కూడా వెళ్లుతున్న కారణంచేత నేపాల్ సైన్య పునర్నిర్మాణ సభకంపై కూడా ఢిల్లీలో చర్చలు జరుగుతవని తెలుస్తున్నది. నేపాల్ సైన్య పునర్నిర్మాణానికి తోడ్పడడానికై భారతి సైన్యాధికారుల వర్గం ఇదివరకే భాట్మండు చేరుకుని ఉన్నారు.

ఆర్థిక శాఖామంత్రి సువర్చల మంషేర్, దేశాంగ శాఖామంత్రి శ్రీ సూర్యప్రసాద్ ఉపాధ్యాయ, నేపాల్‌లోని భారత రాయబారి శ్రీ సి. కె. ఎన్. సింగుకూడా ఢిల్లీ వస్తున్నారు. వారు తమతో నేపాల్ అభివృద్ధి ప్రణాళికలను తీసుకొని వెళ్ళుతున్నారని తెలుస్తున్నది.

కాలినడకన సెంట్రల్ స్టేషన్ చేరిన రాజాజీ

మదరాసు, ఏప్రిల్ 20: ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు నిన్న రాత్రి స్వంత సిబ్బందితో కలిసి సెంట్రల్ స్టేషన్ చేరటానికి ఫర్లాంగు దూరంనడిచి జనానికి ఆశ్చర్యం కలిగించారు.

ముఖ్యమంత్రి నీటిసరఫరా స్కీమును ప్రారంభించే నిమిత్తం సేలం వెడుతున్నారు.

ట్రాములైను మరమ్మతువల్ల సెంట్రల్ స్టేషనుముందు రాకపోకలు నిలిచిపోయి దాదాపు మూడువందల వాహనాలు - ట్రాములు, కార్లు, బస్సులు, బళ్లు మూడు ఫర్లాంగుల దూరంవరకు వరసగా నిలిచిపోయినాయి.

శ్రీ రాజగోపాలాచారిగారి కాలు స్టేషనుకు ఫర్లాంగుదూరం వరకువచ్చిన తరువాత ముందుకు సాగుటకు వీలులేకపోయింది. అంతట రాజాజీ కారుదిగి స్టేషనువరకు జనంతో సరసాలాడుకుంటూ దకదకా నడిచివెళ్లారు.

గవర్నర్ ఉద్బోధ

అక్కడ ప్రజలు ఎన్ని కష్టాలనైనా అతి నిబ్బరంతో ఎదుర్కొంటున్నందుకు శ్రీప్రకాశ ప్రశంస

మద్రాసు, ఏప్రిల్ 20: "ఎన్ని కష్టాలు వచ్చినా రాయలసీమప్రజలు, ధృతిచెడక నిబ్బరంతో జీవితం గడుపుకు రావాలనే కృతనిశ్చయులై ఉండటం ఎంతో ప్రశంసనీయం. ఈ కష్టాలనుంచి వారు త్వరలోనే బయటబడగలరనీ వారికి అంతవరకు ప్రజలూ ప్రభుత్వమూ కలసి సహాయపడగలరనీ ఆశిస్తున్నాను." అని మద్రాసు గవర్నరు శ్రీప్రకాశగారు నిన్న సాయంత్రం రాజాజీహాలులో జరిగిన దక్షిణభారత పత్రికారచయితల వార్షికసభలో చెప్పారు.

శ్రీ ప్రకాశగారు పత్రికా రచయితల ఫెడరేషన్ వార్షికసభను ప్రారంభిస్తూ రాయలసీమక్షామాన్నిగురించి ఇట్లా చెప్పారు:" నేను ఇప్పుడే రాయలసీమనుంచి తిరిగివస్తున్నాను. రాయలసీమలోని పరిస్థితులనుగూర్చి పత్రికలు ఇంతిగా వార్తలు ప్రకటించి ఉండటంవల్లనే క్షామపీడితుల సహాయానికి ఇంతగా కృషిజరుగుతోందని రాజగోపాలాచారిగారు ఈ మధ్యాహ్నం నాతో అన్నారు. వాస్తవానికి ఎడెండ్లుగా రాయలసీమ నాల్గు జిల్లాల్లో వానలు లేవనవచ్చు. అందువల్ల సాగుపనులు ఏమీ సాగక వేలకొద్దీ ప్రజలు నిరుద్యోగులయ్యారు. అక్కడ నేలరాతి నేల అయినందున నూతులు త్రవ్వడంగూడా కష్టమే. ఇక చెర్వులు, ఏళ్ళు, నదులు ఎండిపోయినవి. ఈ పరిస్థితి నివారణకు ఏదో చేసితీరాలి."

"అందుకు నూతులు లోతు చెయ్యాలి. ఇందునిమిత్తం మనిషికి రు. 150 లు చొప్పున ప్రభుత్వం ఇస్తున్నారు. సాగు చెయ్యడానికి విలయ్యే ప్రతి బావికి 450/- చొప్పున ఇస్తున్నారు. ఈ సొమ్మును అంతిగా ప్రజలు వినియోగం చేసుకోవడం లేదు. ఈ ఉద్యమం గూడా సద్వినియోగం కాగలదు అనుకుంటాను." భూములు బాగుచేసుకోవడానికి రైతులకు ప్రభుత్వం ఋణాలు ఇస్తోంది. రోడ్లు, చెర్వుల మరమ్మతు జరుగుతోంది. రోడ్లు బాగుపడితే ప్రజలకు ఆహారధాన్యాలు, పశువులకు గ్రాసం సులభంగా మారుమూల ప్రదేశాలకుగూడా చేరవచ్చు. వర్షాలు పడినట్లయితే చెర్వుల్లో ఎక్కువ నీరు నిలవడానికి వీలుగా మరమ్మతులు జరుగుతున్నాయి. సైన్యం ఈ సహాయ కార్యక్రమ నిర్వహణలో మన అందరికీ వచ్చింది. ప్రజలకు నీటిని సరఫరా చెయ్యడానికి చాలా ట్రక్కులు ఇచ్చింది.

"ఎక్కడకు వెళ్ళినా పనిచేసేవాళ్లు తమ శ్రమకు తగిన కూలి ముట్టడంలేదనీ ఒకవేళ ప్రభుత్వం ఇచ్చినా అది పూర్తిగా తమవరకూ అందడంలేదనీ ఒకటే ఘోషపెడుతున్నారు. ఈ విషయం దర్యాప్తు జరుగుతోంది. కొనుక్కోగల తాహతు ఉన్నవారికి చవక ధరలకు ఆహారధాన్యాలు విక్రయింపబడుతున్నవి. అవగ్యులైన వృద్ధులు, బాలురు, స్త్రీలకు, గంజి కేంద్రాలు నడుస్తున్నది."

"ప్రభుత్వం ఇచ్చే గంజి ఆరోగ్యానికి భంగకరంగా ఉందనీ, దాన్ని విడం మానెయ్యాలనీ ఒక యువకుడు కోరాడు. ఒక మనిషి మూడు పాల్లు పైసల నిలువలగల గంజితో మాత్రమే బ్రతుకు నిలుపుకోగలడా అన్నది ప్రశ్న. ఇంతిటితో ప్రభుత్వ సహాయం అంతంగా లేదు. బ్రతుకు తెరువు చూసుకోగల దృఢకాయుడు క్రమించి తిన సంసారాన్ని ఎల్లాగో ఈడ్చుకు వస్తున్నాడు. ఈ గంజి వెడ్డీశ్వరుడు చన్నీళ్ళ మాదిరి ఆవరాగా ఉంటుందని నా ఆశ. ఈ గంజి ఆరోగ్యానికి ఎంతవరకు భంగకరమో వైద్యులు పరిశీలింపవచ్చు. కౌలం సరిపోయి, కరువుతో యమయాతన పడుతున్న కృషీవలులకు, కృషికి తగిన పరిస్థితులు త్వరలో ఏర్పడి ఈ దుర్భిక్షంపోయి, దేశం సుభిక్షం గాగలదని మనమంతా కోరుతున్నాము."

"వరుణదేవుడు మనపై అగ్రహించినపుడు మనం జలాన్వేషణకు అన్యమార్గాలు అన్వేషించాలి.

"1877, 1897 సంవత్సరాల్లో ఆ ప్రాంతాల ఇట్టి దారుణ పరిస్థితులే ఏర్పడినవని వింటున్నాము. అట్టి కష్టాలు మళ్ళీ రాకుండా మనం కట్టుదిట్టం చేసుకోవడం మన అందరి ధర్మమూ ఎన్ని ఇడుములు పడుతున్నా, ఆబాలగోపాలమూ ధృతి చెడకుండా, ధైర్యంగా, కృతనిశ్చయులై కష్టాలను ఎదుర్కోవడం ఎంతో ప్రశంసనీయం. ప్రభుత్వము, ప్రజలు కలిసి ఈ పరిస్థితి ధాటి బయటబడడానికిపని చెయ్యాలి."

చీపురు చేతపట్టిన మంత్రి

—(o)—

ఖమ్మం హరిజనులకు పరిశుభ్రతలో ప్రత్యక్షపాఠం

సికిందరాబాదు, ఏప్రిల్ 19: హైదరాబాదు సంస్థాన సేవా మంత్రి శంకరదేవుగారు నిన్నటిదినం ఖమ్మంలోని హరిజనవాడకు వెళ్లి, స్వయంగా చేతితో ఒక చీపురు తీసుకొని అత్యంగా ఒక సందును ఊడ్చి శుభ్రంచేసి వాడలోనివారికి పరిశుభ్రతవిషయమై ప్రత్యక్షపాఠం నేర్పారు.

పార్లమెంట్ ఉభయసభల తాత్కాలిక కార్యక్రమం

మే 16 నూత్న అధ్యక్షునిప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: భారతరిపబ్లిక్ నూతన అధ్యక్షుడు మే 16-న పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ఉపన్యసిస్తారు. ఉభయ సభలు పార్లమెంటు భవనము సెంట్రల్ మధ్యహాలులో సమావేశమవుతవి. అధ్యక్షుని ఉపన్యాసంపై చర్చ మే 19-న ప్రారంభమై మే 21 వరకు జరుగుతుంది. మే 22-న రైల్వే బడ్జెటును మే 23-న సామాన్య బడ్జెటును దిగువ సభకు నివేదిస్తారు. ఆరోజులలోనే ఈ బడ్జెట్లు ప్రతులను శిష్టసభకూడా అందజేస్తారు.

మే 18 న ప్రారంభం కానున్న ప్రజాసభ సమావేశము జులై అంతిదవరకు జరిగే అవకాశం కలదని పి. టి. ఐ. వారు తెలుపుతున్నారు. అప్పుడే సమావేశమయ్యే కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు మే ఆఖరున అంతిమై జులైలో తిరిగి సమావేశకావచ్చు. ప్రజాసభలో రైల్వేబడ్జెటు చర్చకు రెండురోజులు అనగా మే 26, 27 తేదీలు ప్రత్యేకిస్తారు. రైల్వేగ్రాంటులు పరిష్కరించడానికి మూడురోజులు అవగా జూన్ 4, 5, 6 తేదీలు ప్రత్యేకిస్తారు. తాత్కాలిక కార్యక్రమమును అనుసరించి సామాన్య బడ్జెటు స్థూలచర్చకు నాల్గురోజులు, అనగా మే 29, 30, జూన్ 2, 3, తేదీలున్నూ, గ్రాంట్ల పరిష్కారానికి 15 రోజులున్నూ ప్రత్యేకించే అవకాశం వున్నది.

పార్లమెంటు సభ్యులకు ప్రత్యేక సౌకర్యం

న్యూఢిల్లీ, ఏప్రిలు 19: న్యూఢిల్లీలోగాని, వారు ఎన్నికయిన రాష్ట్రములోగాని అధ్యక్షునికి ఎన్నికకు వోటు చేయజాలని పార్లమెంటు సభ్యులు ఎలెక్షను కమిషనుకు ఏప్రిల్ 17 తేదీలోపుగా దరఖాస్తు పెట్టుకున్నటయితే వారికి ప్రత్యేక అనుమతి పత్రాలు జారీచేయ ఎలెక్షను కమిషనువారు నిశ్చయించారు. ఎన్నికనాడు వారు ఏ రాష్ట్రంలో వుంటారో ఆ రాష్ట్రంలో, అధ్యక్షుని ఎన్నికకు నిర్ణయించబడిన స్థలంలో వోటు చేసే అధికారం ఈ ప్రత్యేకానుమతిపత్రంవల్ల వారికి లభిస్తుంది.

పెప్సూ మంత్రివర్గం జాబితాతో రాజప్రముఖ్ ఢిల్లీ ప్రయాణం

పాటియాలా, ఏప్రిల్ 20: యునైటెడ్ ఫ్రంట్ నాయకుడు సర్దార్ గ్యాన్ సింగ్ రాఢేవాలగారు సమర్పించిన కొత్త మంత్రివర్గపు జాబితాను తీసుకుని పెప్సూ రాజప్రముఖ్ నేటి ఉదయం ఢిల్లీకి బయలుదేరారు.

ఫ్రంటునాయకులైన రాఢేవాలా, సర్దార్ భూపేంద్రసింగ్‌మన్‌లు కూడా ఢిల్లీకి వెళ్లారు.

ముఖ్యమంత్రి రాజీనామాకు రాజప్రముఖ్ ఆమోదం

పాటియాలా, ఏప్రిల్ 19: పాటియాలా, తూ. పంజాబు సంస్థానాల యూనియను ముఖ్యమంత్రి కర్నల్ రఘు, వీరసింగ్ రాజీనామాను రాజప్రముఖుడు అంగీకరించి క్రొత్తమంత్రివర్గం యేర్పడేవరకు అధికారంలో వుండాల్సిందని కోరాడు. క్రొత్త మంత్రివర్గాన్ని యేర్పరచాల్సిందని రాజప్రముఖుడు జ్ఞానసింగ్ కేర్‌వాలాను రాజప్రముఖుడు కోరాడని ఈ సందర్భమున వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

కమ్యూనిస్టుల తాటస్థ్యము

సిమా, ఏప్రిల్ 19: మంత్రివర్గ నిర్మాణంలో పెప్సూ ఎసెంబ్లీ కమ్యూనిస్టు సభ్యులు ఐక్యరంగ పక్షానికి తోడ్పడతారనేమాట నిజంకాదని భారతీ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘ సభ్యుడు సర్దార్ సోహన్ సింగ్ జోషీ యిక్కడ చెప్పాడు. మంత్రివర్గ నిర్మాణ విషయంలో కమ్యూనిస్టులు కాంగ్రెసుగాని, ఐక్యరంగ పక్షానికి కాని తోడ్పడరని తటస్థ వైఖరిని అవలంబిస్తారని అతడు అన్నాడు.

'కాంగ్రెసు ప్రజలకు నష్టదాయకములయిన విధానాలను అవలంబిస్తూ వుండడంవల్ల కమ్యూనిస్టు శాసన సభ్యులు కాంగ్రెసుకు ప్రతికూలంగా వోటు చేశారు. ఐక్యరంగ పక్షము అకాలీపార్టీకి మరొకపేరు. మతభేదాలను పుకిగొల్పే పక్షము. మంత్రివర్గాలను పడగొట్టాలని కమ్యూనిస్టులు కోరరు. స్వతంత్రమైన తమ విధానాన్ని అవలంబిస్తారు' అని కమ్యూనిస్టు శాసనసభ్యుడు సర్దార్ జోషీ అన్నారు.

ముబారక్ అలీ బొంబైకి రాక

బొంబాయి, ఏప్రిల్ 20: వమ్మకద్రోహం నేరారోపణ జరిగి విచారణ సమయంలో ఇండియానుంచి తిప్పించుకునిపోయిన హైదరాబాద్ వ్యాపారస్తుడు ముబారక్ అలీ అహమ్మద్‌ను తీసుకుని యిద్దరు స్కాట్లండ్ యార్డు డిటెక్టివులు, బొంబాయి పోలీసు డిప్యూటీ కమిషనరు నేడు లండన్ నుంచి ఇక్కడికి వచ్చారు. ముబారక్ అలీ ఫిబ్రవరిలో లండన్ పోలీసులచేత అరెస్టు చేయబడ్డాడు.

ఇతడు పాకిస్థాన్‌లో ఉన్నప్పుడు పట్టి ఇవ్వవలసిందని భారతిప్రభుత్వం కోరగా ఫలించలేదు.

విమానంలో భారతదేశానికి అక్రమపక్రమ

లండన్, ఏప్రిలు 19: స్కాట్లండ్ యార్డు అపరాధపరిశోధకులు హైదరాబాదు వర్తకుడయిన ముబారక్ అలీ అహమ్మద్‌ను తిమతో తీసుకొనివచ్చి 'ఎయిర్ ఇండియా' విమానంలో కూర్చోబెట్టి భారతదేశానికి పంపారు. ముబారక్ కాలిని కాగులతో తీసుకొని వచ్చి విమానం బయలుదేరే సమయమున త్వరత్వరగా దానిలో యెక్కించారు. అతనికి కొపలాగా వెళ్లుతుముగురు ఆఫీసర్లుగాక విమానంలో మరియిద్దరు ప్రయాణీకులు మాత్రమే వున్నారు. తిమ విమానంలో ముబారక్ అలీ ప్రయాణం చేయడం లేదని ఎయిర్ ఇండియా అధికారులు మూడుసార్లు చెప్పారు. కానివిమానం బయలుదేరడానికి కొద్దినిమిషాలకు పూర్వం ప్రయాణీకుల పట్టికలో వాలుగు పేర్లు చేర్చారు. ప్రేక్షకులను విమానం వద్దకు రానివ్వరాదని విమానాధికారులకు హెచ్చరిక జరిగింది. ఫోటగ్రాఫర్లను ఆ ప్రాంతానికి రానివ్వలేదు.

ముతకబట్ట అమ్మకం

మిల్లులకు సౌకర్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: బంగీలుగా కట్టిన ముతక, మధ్యరకం బట్టలో 100 కి 50 వంతులు గాక 100 కి 80 వంతులను మిల్లులు తమ యిష్టంవచ్చినవారికి అమ్ముకోనివ్వడానికి అనుమతించ భారతి ప్రభుత్వం నిశ్చయించింది. ఈ సౌకర్యం మే జూన్ మాసాలకు మాత్రమే వర్తిస్తుందని వాణిజ్యశాఖ ప్రకటన తెలుపుతున్నది.

క్రిప్స్‌కి తీవ్ర అనారోగ్యం

జూరిచ్, ఏప్రిల్ 19: బ్రిటిషు మాజీ ఖజానామంత్రి స్టాఫర్డ్ క్రిప్స్ దేహస్థితి యిప్పుడు చాలా ప్రమాదకరంగా ఉన్నదని ఆయన వైద్యుడు డా॥ డగ్గార్ లీక్ నేడు ప్రకటించారు. 24 వ తేదీకి క్రిప్సుకు 66 ప్రస్తు నిండుతవి.

ప్రపంచసమస్యల శాంతియుతపరిష్కారానికి అమెరికా సంసిద్ధత

ఐతే రష్యా చిత్తశుద్ధిని, సహృదయతను ప్రదర్శించాలని డీన్ అచిసన్ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 19: "అంతర్జాతీయ వివాదలు నిన్నటిని శాంతియుతంగా రాయబారాలద్వారా పరిష్కరించుకోవడానికి అమెరికా సిద్ధంగా వుంది. అయితే రష్యాకూడా తనవైఖరి మార్చుకొని యత్కించిత్తుగా చిత్తశుద్ధి సహృదయతే ప్రదర్శించినప్పుడే అట్టి పరిష్కారం సాధ్యంఅవుతుంది." అని అమెరికా విదేశాంగమంత్రి డీన్ అచిసన్ ఈవేళ యిక్కడ అమెరికన్ పత్రికా సంపాదకుల సమావేశంలో ఉపన్యసిస్తు అన్నారు.

"తాము పాథించుకొన్న విధానత్యాన్నిగాని నిర్మించుకున్న పరస్పరాను బంధాలనుగాని రష్యంతిగూడా సవలనివ్వ గూడదని అమెరికా అమెరికా మిత్రరాజ్యాలు కృతనిశ్చయమై వున్నాయి. ఈ పరస్పరాను బంధాలను మరింతి దృఢపరచాలనే వుద్దేశ్యంతోనే. యూరోపియ వ్యవస్థలో జర్మనీకూడా పాల్గొనాలనే ప్రతిపాదన చేయటం జరిగింది. ఆ ప్రతిపాదనను అమెరికా సర్వవిధాలా బలపరుస్తుంది."

"1950 లో కమ్యూనిస్టులు ఒకవంక స్టాక్‌హోల్మ్‌లో "శాంతి మహాజర్ను" తయారుచేస్తూనే, మరోవంక దక్షిణ కొరియామీద దండయాత్ర ప్రారంభించారు.

కమ్యూనిస్టుల మాటలకూ చేతలకూ ఎంతో వ్యత్యాసంవున్నదీ గ్రహించడానికి ఈ ఉదంతం ఒక్కటే చాలు.

రష్యన్లు తిమ మకుతుతనంవల్ల అగ్రరాజ్య పంచకం మధ్య సామరస్యం కుదరకుండా చేయగలిగారేగాని మిత్రరాజ్యాల సంక్షేభావాన్ని మాత్రం భగ్నం చేయలేకపోయారు. ప్రపంచంలోని స్వతంత్ర దేశాలకు ప్రతిపక్షం వల్ల ప్రమాదం యింకా తొలగిపోయిందని చెప్పడానికి వీలులేదు.

రష్య రష్య ఉపగ్రహరాజ్యాలూ అనుక్షణం తిమ సైనిక బలాన్నీ ఆయుధ సంకరణ వృద్ధిచేసుకుంటూనే వున్నాయి. ఆ ఏ దేశాలలోని ప్రజలను బహిః ప్రపంచంనుంచి వేరుచేసి ఏకాంతంలో వుంచటం, అసలువిషయంలో మరుగుపుచ్చి వారి అజ్ఞానాన్ని పోషించటం ఇవిఅన్నీ యింకా జరుగుతూనే వున్నాయి. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం, విదేశాలలో అంతఃకలహాలు ప్రేరేపించి, కుట్రలు లేవదీసి, స్వైర విహారం యింకా సాగిస్తూనేవుంది:"

మైసూరు మహారాజు కాశ్మీర్ ప్రయాణం

మైసూరు, ఏప్రిల్ 20: మైసూరు మహారాజు నేటిఉదయం భారతప్రభుత్వాన్యాతుని విమానంలో కాశ్మీరుకు బయలుదేరారు. ఈయన అక్కడి నాలుగువారాలపాటు ఉంటారు.

బొంబాయి మంత్రివర్గ నిర్మాణంలో సర్వాధికారాలు దేశాయిగారికే

కాంగ్రెస్ అధిష్ఠానవర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: బొంబాయిలో క్రొత్త మంత్రివర్గ నిర్మాణంలో అన్ని అధికారాలనూ శాసనసభ నాయకుడు మొరార్జీ దేశాయికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం వదిలివేసింది. పండిత నెహ్రూ, మౌలానా ఆజాద్ మొదలైన అగ్రనాయకులతో మొరార్జీ దేశాయ్, మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు వీరేగౌడ్లు చేసిన జరిపిన సంప్రదింపుల ఫలితంగా ఈ నిర్ణయం జరిగింది.

మంత్రివర్గ నిర్మాణంలో ముఖ్యఅభిప్రాయ భేదం ప్రాంతీయ ప్రాతినిధ్యాన్నిగురించే. ప్రస్తుతం తెలుస్తున్నదానినిపట్టి మొత్తం 9 మందిమంత్రులలో నలుగురు మహారాష్ట్రులు, ముగురు గుజరాతీలు, ఒక కర్ణాటకుడు, బొంబాయి నగర ప్రతినిధి ఒకరూ ఉంటారని తెలుస్తున్నది.

స్పానిష్ వైదేశికమంత్రి

మాడ్రిడ్, ఏప్రిలు 19: స్పానిష్ విదేశాంగమంత్రి డాన్ ఆల్బర్టో మార్టిన్ ఆర్టాగో ఇటీవల కొన్ని రోజులుగా మధ్యప్రాచ్య దేశాలలో పర్యటన సాగిస్తున్నాడు. మధ్యప్రాచ్య దేశాలూ మధ్యధరాప్రాంతి దేశాలూ కలిసి రక్షణ ఒప్పందానికి ఒకటి ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఆరబ్ దేశాలలో ప్రచారం సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ ప్రతిపాదనకు అమెరికా మద్దతు ఇస్తున్నట్లు అసలు అమెరికా ప్రేరేపణమీదనే ఆయన ఈ ప్రచారానికి దిగివుంటాడని కొందరి అభిప్రాయం. స్పానిష్ విదేశాంగ మంత్రి మైరోకు సంగళవారం వాడు చేరుకుంటాడు.

నేడే చూడండి
టి.యస్.వారి
ఆడబ్రతుకు
శ్రీరంజని.... కృష్ణకుమారి..
డైరెక్షన్. బి.ఎ.సుబ్బారావు

ప్రజాభిప్రాయాన్ని తీర్చి దిద్దటంలో పత్రికల బాధ్యత

దక్షిణభారత పత్రికా రచయితల ఫెడరేషన్ వార్షికసభలో గవర్నర్ శ్రీప్రకాశ ఉద్బోధ

మద్రాసు, ఏప్రిల్ 20: "ప్రజాభిప్రాయాన్ని తీర్చి దిద్దటంలో పత్రికల బాధ్యత అపారమైనది. పత్రికను చదవడమే ప్రజలకు ఒక విద్య. ఇట్టి విద్యాభ్యాసవృత్తిని ఒక వ్యాపారంగా నూర్చడం నాకు గిట్టదు. అయితే పత్రికా రచయితలకు వారి సేవల నందుతున్న సంఘంనుండి యుక్తమైన న్యాయం జరగాలి. అందుకు వారు కార్మికసంఘ స్థాపనగాక అన్యమార్గాన్ని అవలంబించాలి," అని మద్రాసు గవర్నరు శ్రీప్రకాశగారు నిన్న సాయంత్రం రాజాజీహాలులో దక్షిణభారత పత్రికా రచయితల 14 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ పత్రికారచయితలకు సలహాయిచ్చారు

(ఎస్. రఘునాథ అయ్యర్ గారి అస్వస్థత ప్రసంగం ఆంధ్రపత్రిక నిన్ననే ప్రకటించింది).

సమావేశానికి శ్రీ కె. శ్రీనివాసన్ (హిందూ), శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్ స్వాగత మిత్తురు, ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల సంఘ పక్షాన చావలి హనుమంతరావు, మల్లాది ఫణిభూషణరావు గారలు, హైదరాబాదు పక్షాన డా॥ సురేంద్ర చందర్, అబ్బూరి వరదరాజేశ్వరరావు, శ్రీ వామనరావు గారలు హాజరయ్యారు. చాలామంది స్థానిక పత్రికా ప్రతినిధులు, జిల్లాల ప్రతినిధులు వచ్చారు.

వి. ఎస్. గణపతిశర్మగారు సమావేశానికి వచ్చిన పత్రికా రచయితలకు స్వాగతమిస్తూ పత్రికా రచయితలు నిత్యజీవన సముపార్జనాపరులై, కాలానుగుణ్యంగా మెలగుతూ, వర్తించాలన్నారు. పత్రికా రచయితల సంఘం కార్మిక సంఘంగా మారడానికి విక్షిణాదిన సుముఖభావం లేదని, ఏ రూపం ఉన్నా సామర్థ్యమూ, శీలము, ధైర్యమూ అవసరమని ప్రతికా విలేఖరులపని చెప్పకోలం హెచ్చుగా ఉంటోందనీ, వారికి కొంత విశ్రాంతి కావాలని, వార్తాసేకరణకు దేశాటనానికి పర్యటన సౌకర్యాలు అవసరమని అన్నారు. ప్రస్తుతం పత్రికా రచయితలకు ఉండే కష్టనిష్ఠురాలు తొలగించాలన్నారు.

గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు సమావేశాన్ని ప్రారంభిస్తూ తాను పత్రికా రచయితగానే ఉంటూ వచ్చానని, అయితే తాను గవర్నరుగా వచ్చినా పత్రికా రచయితలవలెనే తాము అజ్ఞాతంగానే ఉండి గోరుతున్నామన్నారు. గత విదేశాలలో తాము అనేక స్థలాలు మారవలసి వచ్చినందున ఇక్కడి ఎన్నాళ్లు ఉంటామో తెలియదనీ, తిరుపతివంటి దివ్యక్షేత్రాలను వీక్షిద్దామని అనుకున్నానని తాము చిత్తూరులో చెప్పితే తాము ఈ రాష్ట్రం వదిలి త్వరలో వెళ్లిపోతున్నట్లు కొన్ని పత్రికలు ప్రకటించినవనీ, తాము మద్రాసువారు వళ్ళిపొమ్మంటే తప్ప ఇప్పటికీ ఇక్కడినుంచి కదలబోవటం లేదనీ సభ్యులు నవ్వగా చెప్పారు.

భారతదేశంలో ఎక్కడ కొత్త పథకం పెట్టినా సంపాదకులు దక్షిణాదినుంచి రావలసిందేనని, పత్రికా రచయితలు సర్వ విషయాలు తెలిసిన వారనీ, అంగబలం లేక వృత్తుల వారికన్న పత్రికా రచయితల భాగ్యత గుర్తింపదగినదనీ, అన్నారు. దేశభాషా పత్రికలలోను ఆంగ్ల పత్రికల పని "జెసివారి జీతాల తారతమ్యాలను గూర్చి ప్రస్తావిస్తూ పనిలో ఏది ఒకదానికొకటి తీసిపోనిదనీ, అయితే అన్నతి సౌకర్యతిబట్టి జీతభత్యాలు ఉండవన్నవేమో వన్నారు. పత్రికా రచయితల ఉద్యోగాలు స్థిరంగా ఉండాలనీ, రక్షణకి తగిన జీతభత్యాలు ఉండాలని అన్నారు. కాదు పూర్వాపరంలో రాజకీయ వేత్త అయినందువల ఎంతో వస్తరుకున్నారు. మల్లాది ఫణిభూషణరావు, మల్లాది సూర్యనారాయణ, పి. వి. నరసింహారావు, కె. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఎం. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఎం. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఎం

ఆహారధాన్యాల దొంగ నిల్వలు

కడపలో 167 బస్తాల స్వాధీనం

కడప, ఏప్రిల్ 18: కడప రేషనింగ్ ఆఫీసరు పి. గోపిరెడ్డిగారు, బ్లాక్ మార్కెట్ నిరోధపు ఇన్స్పెక్టరు పి. సుబ్రహ్మణ్యంగారి సహాయంతో ఏప్రిల్ 16 వ తేదీన యీ పట్టణంలో వీరభోయిన వెంకటేశం అనే వర్తకుడు అక్రమంగా నిల్వచేసిన 167 బస్తాల మెట్టధాన్యం స్వాధీనపరచుకొన్నారు. ఈ ధాన్యం విలువ 6 వేల రూ. లు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం, ఈ ధాన్యము బహిరంగ వ్యాపారస్థులకు అమ్మివేయడమైంది. వెంకటేశంగారిపై కేసు రిజిష్టర్ చేయబడింది. స్వ. వి.

చిత్తూరు తాలూకాలో గంజికేంద్రాలు

గుంటూరు నారమిల్లువారి విరాళం

చిత్తూరు, ఏప్రిల్ 17: చిత్తూరు తాలూకాలో గంజికేంద్రాలు యేర్పాటుచేయుటకు, గుంటూరులో బాజీరంగు జూట్ మిల్లులవారు చిత్తూరుజిల్లా రాయలసీమ కరవునివారణ సంఘం వారికి విరాళాలిచ్చారు. ఈ విరాళాలతో, రాయలసీమ కరవునివారణ సంఘంవారు పిళ్ళారికుప్పం, వెంకటాపురం గ్రామాలలో గంజికేంద్రాలు పెట్టి, రోజు 500 మందికి గంజి పోస్తున్నారు.

కేంద్రసంఘంవారి విరాళం

చిత్తూరుజిల్లాలో క్షామనివారణ పనులు సాగించుటకు రాయలసీమ క్షామనివారణ కేంద్రకమిటీవారు 10 వేల రూ.లు జిల్లా క్షామనివారణ సంఘానికి విరాళంగా యిచ్చినట్లు జిల్లాసంఘ కార్యదర్శి రాజశేఖర రెడ్డిగారు తెలుపుతున్నారు. (స్వ. వి.)

అన్నదాన కేంద్రం

చిత్తూరుజిల్లా ఐక్యక్షామనివారణ సంఘ కృషి

పీలేరు, ఏప్రిల్ 18: చిత్తూరు జిల్లా క్షామనివారణ సంఘ అధ్యక్షులు నారణాసికొండా రెడ్డిగారిలా తెలుపుకొన్నారు.

చిత్తూరుజిల్లాలో క్షామనివారణకు పనిపార్టీలు వ్యక్తులు చేస్తున్న కృషిని సమీకరించేందుకు జిల్లా ఐక్యక్షామనివారణ సంఘమొకటి స్థాపించబడినది. ఈ సంఘకార్యాలయం పీలేరులో ఏర్పాటుచేయబడినది. ఈ సంఘం వాయల్పాడు తాలూకా కదిరాయ చెర్వు ఫిల్కాలో క్షామపీడితులకు అన్నదాన కేంద్రమును యేర్పాటు చేయబోతున్నవి. గుడివాడకి సాక్ష్య సభవారు యింరునిమిత్తం 41 బస్తాల ధాన్యం పంపించి పంపుతున్నారు. రాయలసీమజిల్లాలో అంటువ్యాధుల నిరోధానికి కమలాబాయి గారు, ఒక వైద్యదళ సహాయం యిస్తామన్నారు. ధనధాన్యాది రూపముల విరాళాలీవ్వదలచుకొన్నవారు, చిత్తూరుజిల్లాక్షామనివారణ సంఘాధ్యక్షుడు పీలేరు, వయా పాకాల, చిరునామాకు పంపగోరెదను.

అణ్ణామలై ఆంధ్ర విద్యార్థుల అధ్యాపకుల సహాయం

చిదంబరం, ఏప్రిల్ 18: రాయలసీమలో క్షామపరిస్థితులను గురించి పత్రికలద్వారా తెలుసుకొని, అణ్ణామలై విశ్వవిద్యాలయంలోని ఆంధ్ర విద్యార్థులు అధ్యాపకులు మూడు రూ. 1100 లు వసూలుచేసి రామకృష్ణ మిషన్ వారికి పంపివేయు ఇటీవల చిదంబరం వెళ్ళివచ్చిన గుంటూరు హిందూకళాశాల తెలుగు పండితులు మందలపల్లి ఈ పేంద్రశర్మగారు తెల్పుతున్నారు.

విశ్వవిద్యాలయములోని విద్యార్థులు ముఖ్యంగా ఆంధ్ర విద్యార్థులు అధ్యాపకులు వెంటనే యథాశక్తి విరాళములు పంపి రాయలసీమ సోదరులకు సహాయపడవలెనని ఆంధ్రదేశమందలి. విద్యాలయాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులు, ఇతోధికంగా సహాయపడుడమేగాక, రాయలసీమకు వెళ్ళి స్వచ్ఛంద సేవకులుగా పనిచేయాలని ఈ పేంద్రశర్మగారు విజ్ఞప్తిచేస్తున్నారు.

రాయలసీమ క్షామనిధి: దేవాంగులకు విజ్ఞప్తి

కోయంబత్తూరు, ఏప్రిలు 18: "తినుటకు తిండి, త్రాగుటకు నీరు పశువులానికి మేత లేక నానాయిక్కట్ల పాలవుతున్న రాయలసీమ సోదరులకు దేవాంగమహాజనులంతా విరాళాలిచ్చి సహాయపడవలెనని, దక్షిణ భారత దేవాంగ మహాజనసంఘ కార్యదర్శులు యం. కె. గోపాలు, యం. హెక్కలింగంగారలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర ఐక్యక్షామనివారణ సంఘ సభ్యులు

ఈ నెల 13 వ తేదీన జరిగిన రాష్ట్ర రాయలసీమ క్షామనివారణ మహాసభలో ఐక్యకమిటికి ఎన్నుకొనబడిన నిర్వాహక వర్గము.

అధ్యక్షులు:-టంగుటూరి ప్రకాశం పంతులుగారు.

ఉపాధ్యక్షులు:-గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు, సనల మార్యచంద్రరావు, సుమ్మిడిదల వంకటసుబ్బారావు, జి. వి. యన్. చలపతిరావు, కడియాల గోపాలరావు, గోపరాజు రామచంద్రరావు.

కార్యదర్శి:-వై. బి. కృష్ణారావుగారు.

సంయుక్త కార్యదర్శి:-జ.వి.పున్నయ్యశాస్త్రిగారు.

కోశాధికారి:-కొత్రగడ్డి మధుసూదనరావుగారు.

కార్యవర్గ సభ్యులు:-గొప్పన సత్యనారాయణగారు. రాని సుబ్బారావు. సయ్యద్ మహబూబ్, హాలింగర్ పతి, తెల్లాప్రగడ సత్యనారాయణ, మానికొండనూర్యావతి, దరుబ్బారి వీరయ్య. జాలాది రామకోటయ్య, నీలం రాజశేఖర్ రెడ్డి, పి. కె. నారాయణరెడ్డి, కొతిలలక్ష్మీనారాయణరెడ్డి, టి. కె. విశ్వనాథం, యినుగంటి నారాయణరావు, యస్. వి.యల్. నరసింహంగారు, జి. పి. కొండయ్య, కోతి రామయ్యచౌదరి బుద్దుకూరి చంద్రశేఖరరావు దేవులపల్లి సత్యనారాయణ, వావిలాల గోపాలకృష్ణయ్య, కోదవరపు లక్ష్మీనరసింహం సెక్రటరీ పూడి రామారావు, బల్లభి దోస్యుల సుబ్బారావుగారు.

వీరబ్రహ్మేంద్రమఠం సమీప గ్రామాలలో క్షామ నివారణ కేంద్రాలు

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠాధ్యక్షులు శ్రీ శ్రీనివాసస్వాములవారిలా విజ్ఞప్తిచేస్తున్నారు.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠంసమీపంలోగల కందిమల్లయపల్లె, సరపన్నపల్లె, మద్దిరెడిపల్లెలలో పూర్తిగా క్షామమునకు గురియైనవి. ఇప్పటికీ గ్రామములలో చాలమంది ఉపవాసములుంటున్నారు. బ్రహ్మశ్రీ స్వాముల వారి పవిత్ర స్థలములో ఇట్టి ఉపవాసములుండుట చాల చింతిగా వున్నది. ఈ మూడు గ్రామములలో క్షామనివారణలో సహాయపడుటకు నా అధ్యక్షతను ఒక కమిటీ స్థాపింపబడినది. ఈ కేంద్రములకు ఆయా సంస్థలవారును, ఉదారభక్తులును, ధాన్యము, వస్త్రములు, సహాయము చేయ కోరుచున్నాను.

బెలుంనుంచి, బనీగానిపల్లెకు రోడ్డు

కర్నూలు జిల్లాబోర్డు మెంబరు వై. నారాయణరెడ్డిగారిలా ప్రకటించుచున్నారు: కోవెలకుంట్ల బనగానిపల్లె తాలూకాలను అధికారులు తనిఖీ చేసి యీ తాలూకాలలో కొన్ని గ్రామములకు రెమువర్ యిస్తూ, ఆ ప్రాంతమును కరువు ప్రాంతముగా ప్రకటించి గంజిబోర్డులు, కరువుపనుల యేర్పాట్లను చేయవలయునని సిఫారసు చేశారు. కాని యింతవరకు గంజి కేంద్రముల యేర్పాట్లుతప్ప మిగతా యేవిధమైనవీ తీసుకొనబడలేదు. కావున ప్రభుత్వము త్వరలో రెవన్యూబోర్డు సభ్యులు కలెక్టరుగారలు సిఫారసుచేసిన 'ఫామిన్' గోర్డు బెలుంనుంచి ఆకుమళ్ళ, శివవరం, పేరులపాడుల మీదుగా బనగానిపల్లె రోడ్డుకు కలియువట్లుత్వరగా పని ప్రారంభించవలయును. ఈ పని ప్రస్తుత కరువుబాధ నివారణార్థ మేగాక చాలా గ్రామములవారికి చాలా వుపయోగకారియై చాలా చౌకగా తియారగును.

ఆకుమళ్ళ, బెలుం, సింగవరం, సర్వేపల్లి మొదలగు కొన్ని గ్రామాదులలో ప్రజలు తొగుటిటికికూడా అవస్థపడుచున్నారు. ఈ గ్రామాదులు కొండ ప్రాంతములుగాన బావులు త్రవ్వి నీటివసతి కల్పించుటకు వీలు లేదు. కావున పవర్ డ్రిల్లు తెప్పించి త్వరలో యీ గ్రామాదులలో త్రాగునీటి వసతి కల్పించవలయును. యీ ప్రాంతములోని ప్రతి గ్రామములో చౌకడిపోల యేర్పాట్లు గావించి కొవలసిన ధాన్యమును ప్రభుత్వము సప్లయి చేయించవలెనని కోరుతున్నాను.

రాయలసీమ క్షామనివారణనిధికి సినిమాచిత్ర నిర్మాతలకు తారలకు విజ్ఞప్తి

కౌటూరు గ్రామంనుంచి కె. యన్. రావుగారిలా విజ్ఞప్తి చేస్తున్నారు.

"రాయలసీమ క్షామ నివారణ నిధికి గాను కొంతమంది తెలుగు నటీనటులు ఆంధ్రదేశంలో నాటకాల ద్వారా డబ్బు సేకరించి తద్వారా రాయలసీమ సోదరులకు సహాయం చేయ పూనుకోవడం ముదావహం. అయితే తెలుగు తారలలో ఏ ఒక్కరో యిద్దరో పూనుకోవడంకంటే తారలంతా యిందుకు దోహదమీయడం అవసరం. కనీసం మద్రాసులోనైనా తారలు నాటకప్రదర్శనాలను పెద్ద ఎత్తున జరిపి రాయలసీమ క్షామనివారణ నిధికి ఉదారంగా తోడుపడితారని ఆశిస్తున్నాను.

మద్రాసు రాష్ట్రంలోని నిర్మాతలు, పంపిణీదార్లు, ప్రదర్శకుల సంఘాలన్నీ కూడ బలుక్కొని కనీసం ఒక్క ప్రదర్శనపు చిత్రాదాయాన్ని రాయలసీమ క్షామ నివారణనిధికి సమర్పించడం ఉదారంగా వుంటుంది.

లాయలసీమ క్షామనిధికి జైనుల సహాయం

మదరాసు, ఏప్రిల్ 20: రాయలసీమ క్షామనిధికి విరాళములు సమర్పిస్తూ చేసిన విజ్ఞప్తి ఫలితంగా జైనులనుండి పూమూరు రు. 10 వేలు, 5 వందల పళ్లి బియ్యము వసూలు అయింది. ఈ మొత్తము శ్రీ జైన్ వైద్య సహాయసంఘ అధవం చేయబడింది. ప్రభుత్వంనుండి ముప్పైలవాను అందిగా దేవాగు రాయలసీమ బాధితులకు సహాయం చేస్తానని శ్రీ భారతి జైన్ మహా మండలి గౌరవ కార్యదర్శి వ్రాస్తున్నారు.

క్షామబాధితులకు ధనధాన్యవిరాళాలు

ఏలూరు తాలూకా గ్రామాల్లో వసూళ్లు

ఏలూరు, ఏప్రిల్ 14: ఈనెల 13 తేదీన, రాయలసీమ క్షామనిధి వసూలు చేయుటకు పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యులు శ్రీ పడిపల్ల సత్యనారాయణగారు శ్రీ చలపాని నారాయణరావుగార్లు పెదపాడు గ్రామంపళ్ళి శ్రీ కొకరాల కృష్ణమూర్తి, శ్రీ గారపాటి పరంధామయ్య, శ్రీ అక్కి వేని రామచంద్రరావు ప్రభృతుల సహాయంతో రు. 30/లు 27 బస్తాలధాన్యం వసూలు చేశారు.

పెదపాడు

శ్రీ జాస్తి వంకటరత్నంగారు రు 10, గారపాటి సత్యనారాయణ 10, శ్రీమతి బొప్పూడి దమయంతమ్మ 10 మొత్తం 30-0-0

ధాన్యం: శ్రీ బొప్పూడి భాస్కరరావుగారు 5 బస్తాలు, సర్రాసుబ్బయ్య 3 బ. ముల్పూరి సుబ్రహ్మణ్యం 3 బ. పిన్నమనేని వెంకటేశ్వరరావు 3 బ. కజ్జేని సుబ్బారావు 4 బ. జాస్తి అప్పారావు 1 బ. కొకరాల వంకటదలపతిరావు 1 బ. కొకరాల అచ్చయ్య 1 బ. అక్కి వేని నాగభూషణం 1 బ. అట్లూరి మాధవరాయుడు 2 బ. అట్లూరి అచ్యుతరామయ్య 1 బ. శ్రీమతి గారపాటి మాణిక్యమ్మగారు 2 బ, మూల్పూరి సుందరిమ్మగారు 1 బ, కొకరాల రంగమ్మగారు 2 బ, శ్రీ కజ్జేని శ్రీరాములుగారు 2 బ, జాస్తి వాగినిదుగారు 1 బ, కొకరాల సూర్యనారాయణగారు 1 బ, జాస్తి పరంధామయ్యగారు 1 బ, నుల్లాప్రగడ కనకరాజుగారు 2 బ, పుసులూరి లక్ష్మీనారాయణగారు ½ బ, దేవగానుల గంగరాజుగారు ¼ బ, మొత్తం 37 బస్తాల 8 యిర్నలు.

జానంపేట

శ్రీ బాచిరాజు పిచ్చయ్యగారు రు 40-0-0 లు.

కొవ్వలి

పడిపల్ల రామచంద్రయ్యగారు ధాన్యం 1 బస్తా, పర్వతి వేని ప్రకాశరావుగారు ½ బ.

విశాఖపట్టణ ప్రేమసమాజం వారి కృషి

విశాఖపట్టణంలో ప్రేమ సమాజం వాళ్ళు, రాయలసీమ కరువుబాధితుల సహాయార్థం 235-13-3 డబ్బు, 1000 బస్తాలు స్వీకరించారు.

విరాళమిచ్చినవారి పేర్లు: శ్రీ గొపి సన్యాసయ్యగారువారి సతీముణి రూ. 28, కులుకూరు సన్యాసయ్య అండ్ సుబ్బయ్యమ్మగార్ల 4 వ కుమారులు 5, రాచమల్లి అప్పలస్వామిగారు 10, అద్దేపల్లి జాగరాజు అండ్ బ్రదర్సు 10, ముంచుకొండ కోదండరామయ్య అండ్ సన్సు 5, విక్టోరియా ఆసుపత్రిసిబ్బంది 27, చిల్లర రాబడులు రూ. 150-13-3. మొత్తం రూ. 235-13-3.

విశాఖజిల్లా పౌరులు మరింత విరివిగా ధనవస్తు సహాయం చేసి తోటి మానవులకు తోడ్పడవలెనని దాతలు తమ తమ సహాయాలు, ప్రేమసమాజంద్వారా పంపవలసిందని, సమాజం, విజ్ఞప్తి చేస్తుంది.

తూర్పుకృష్ణా యువజన కాంగ్రెసు కృషి

తూర్పు కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు రాయలసీమ క్షామ కమిటి వసూలు చేసినవి.

దాడివల్లి వెంకట సుబ్బారావు రు. 4, నూదాబత్తుల వీరవంకటరావు 5, భావరాజు వంకట చలపతిరావు 2, బూరగడ్డ నిరంజనరావు 4, మండెల రామచంద్రన్ 2, గ్రంథి లక్ష్మీనరసింహారావు 2, మండెల మాధవరావు 2, పగ్గొమారు సుబ్బారావు 2, డిటొహోతు రాజు 1, యర్రంశెట్టి వెంకట నారాయణ 1, బోయిన శ్రీరాములు 2, కర్నాడపు సుబ్బారావు 1, గుడివల్లేటి కోటేశ్వరరావు 1, స్వతంత్రి హోటల్ 5, హోటల్ స్వతంత్రి 2, కె. దొరస్వామి ఆచారి 1, జి. లక్ష్మీనారాయణ 1, పల్లపాట్ సింహాద్రి, అప్పలస్వామి 5, చేకూరి కన్నంరాజు 3, పద్మనాభరావు 1, కొత్తమస్తాన్ రావు 0-8- ఎం. వెంకటరావు 3, మీసాల రామారావు 0-4-0 పిల్లారిశెట్టి శ్రీరాములు 0-4-0 నాలి నాగభూషణం ద్వారా వసూలు 11, ముత్తే పెంటయ్యగారి ద్వారా వసూలు 11-11-0 అరవ రమణ రావుగారు అరవ వెంకట సుబ్బారావు పన్సు 25, మొత్తం 98-11-0. కైకలూరు తాలూకా రావిసుంట గ్రామస్థులు తరపున ధాన్యం రూపంలో 5 బస్తాలు. అరపాల వెంకటకృష్ణారావుగారు గడ్డి బోర్డు 1.

పవకాయలపాడు సుబ్బారెడ్డి పాలెం గ్రామస్థుల విరాళం

చీరాల, ఏప్రిలు 11: బాపట్ల తాలూకాలోని పంకాయపాడు, సుబ్బారెడ్డిపాలెంలో జొన్నలు కింది వివరాలప్రకారం వసూలు చేయబడెనని శ్రీ ప్రగడకోటయ్య (యం. యల్. ఎ.) గారు తెలియజేస్తున్నారు.

పంకాయలపాడు: పిడపర్తి వేరి రెడ్డి 50 మూ సెకలు, భవనం కోటిరెడ్డి 30, భవనం ఎం. కు. కోటిరెడ్డి 25, భవనం వెంకటేశ్వర్లు 30, యూ బుల్లిరెడ్డి 20. యూ వీరారెడ్డి 25, భవనం వంకట సుబ్బారెడ్డి 30, భవనం బుల్లారెడ్డి 10, భవనం వీరారెడ్డి 20, అద్దంకి జ్వాలరాయుయ్య 25, కోలగంటి లక్ష్మీనారాయణ 5, కోలగంటి సీతారాయయ్య 5, అద్దంకి గోపాలకృష్ణమూర్తి 6, భవనం అంకిరెడ్డి కొ. కోటిరెడ్డి 25, భవనం పేరిరెడ్డి 50, భవనం రామకృష్ణారెడ్డి కొ. వంకట సుబ్బారెడ్డి 50.

సుబ్బారెడ్డిపాలెం: పిడపర్తి నాగిరెడ్డి 50, పిడపర్తి రామచంద్రారెడ్డి 30, పిడపర్తి వీరారెడ్డి 15, పిడపర్తి అం. సు. వీరారెడ్డి 25, పిడపర్తి అంకిరెడ్డి 10, యూ నాగిరెడ్డి 5, పిడపర్తి వెంకటరెడ్డి 15, భవనం అంకిరెడ్డి 10, పిడపర్తి కృష్ణారెడ్డి 15, పిడపర్తి కోటిరెడ్డి 10 భవనం నాగిరెడ్డి 20, పిడపర్తి చిన్నకృష్ణారెడ్డి 8, యీదర సుబ్బారెడ్డి 8, జక్కిరెడ్డి సుబ్బారెడ్డి 8, యక్కిరెడ్డి హంబిరెడ్డి 5, యీదర సుబ్బారెడ్డి 5, పిడపర్తి వారారెడ్డి 5, జక్కిరెడ్డి వెంకటరెడ్డి 5, మొత్తం 655 మా.

వంకాయలపాటి పేదరైతు భవనం వెంకట సుబ్బారెడ్డిగారు 50 మా సెకలు జొన్న లిచ్చుటయేగాక, క్షామానికి గురియైన ఒక పేదవానిని కరువుపరిస్థితులు తొలగటంతివరకు పోషించగల నని వాగ్దానమిచ్చినారు.

నూజివీడు వాస్తవ్యుల విరాళం

రాయలసీమ కరువునివారణ నిధికై శ్రీ దేవి వేని మాణిక్యంగారు రు 50 లు. దాసర వెంకట సుబ్బారావుగారు రు. 50 లు, హైస్కూలు విద్యార్థి కాంగ్రెసువారు రు 116 లు, ఉపాధ్యాయులు రు 20 లు, ముసునూరు గ్రామ పంచాయతీ బోర్డువారు రు 116 లు, యితరులు రు 97-10-0లు మొత్తం రు 454-10-0 విరాళా లిచ్చారు. ఈ మొత్తం శ్రీ కొకాని వంకటరత్నంగారిచే వసూలు చేయబడినది.

బుడ్డాయపల్లె గ్రామస్థులు వసూళ్లు

పొర్లుటూరు తాలూకా కమ్యూనిస్టు ఆర్గనైజింగ్ కమిటి ఆదేశాను సారం బుడ్డాయిపల్లె గ్రామ కమ్యూనిస్టులు, రైతులు, యువజన సంఘం వారు కరువు వాతిబడ్డ ప్రజానీకాన్ని ఆదుకుటకై పెటందుకు పలెపల్లె తిరిగి యిప్పటికి 14 బస్తాలుధాన్యం, 25 గజాలగుడ్డ, వసూలుచేసి తాలూకా కమ్యూనిస్టు కమిటికి స్వాధీనంచేశారు.

రైళ్లలో వసూలు

పటణ విద్యార్థి ఫెడరేషన్ సభ్యులు యువజనసంఘ సభ్యులు కలిసి రెండు గ్రూపులుగా చీలి, ఒకగ్రూపు యెర్రగుంట్లనుండి, రేణిగుంటవరకు, రెండవ గ్రూపు యర్రగుంట్లనుండి, గుత్తివరకు రైళ్లలో రు 27 లు వసూలు చేశారు.

రాజమండ్రి గౌతమీ జీవకారుణ్యసంఘ కృషి

రాయలసీమ కజువుబాధితుల సహాయార్థం, రాజమండ్రి శ్రీ గౌతమీ జీవ కారుణ్య సంఘంవారు నిర్వహిస్తూవున్న సేవకు శ్రీ ఉమ్మడిసింగు ఆదినారాయణ రావుగారు (ఏలూరు) రు. 50 లు, శ్రీ తూటా నరసింహమూర్తిగారు (రాజమండ్రి) రు. 5 లు, శ్రీ పులవర్తి సీతారామమూర్తి అండ్ వాకచర్ల వంకటరమణ మూర్తిగార్లు (రాజమండ్రి) రు. 5 లు, శ్రీ కొరుమూరి సర్వేశలింగంగారు (రాజమం) 1 బోర్డు బస్తా జీవకారుణ్య సంఘ కార్యదర్శి శ్రీ కనకం అప్పలస్వామిగారికి పంపించారు.

రాజమండ్రి శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం స్థాపకులు శ్రీ కారుణ్యానంద స్వాములవారు, రాయలసీమ కరువుబాధితుల సహాయార్థం చిత్తూరు జిల్లాలో వీరు నడుపుతూవున్న అంబలి కేంద్రములకు 25 బస్తాల చోడిపిండి, 8 బేళ్లు బట్టలు, మందులు వగయిరాలు తీసుకొని చిత్తూరు వళ్ళినారు. జీవకారుణ్య సంఘంవారు రాయలసీమ కరువుబాధితుల సహాయార్థం పంపించే ఆహారపదార్థాలు, బట్టలు వగయిరాలు ఎగుమతి చేయడంలో గోదావరి రైల్వే స్టేషన్ స్టాఫువారు హెచ్చుగా తోడ్పడుతూ వున్నారు.

యల్లమిల్లి గ్రామస్థుల విరాళం

ఆర్. ఎస్. ఎస్. రాయలసీమసహాయతా సమితివారి యాజమాన్యమున తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురం తాలూకా యల్లమిలి గ్రామ పౌరులు రాయలసీమ క్షామపీడితులకు ధాన్యం వసూలుచేసి పంపించారు.

ధాన్యం (కుంచములలో):- బుద్ధవరపు వెంకటరత్నం 20, పోకల కృష్ణమ్మ 20, సుంకవిలి అబ్బాయి అనే వీరన్నగారున్నూ సోదరుడున్నూ 20, పోకల సుబ్బారావు 10, పోకల సూర్యారావు 10, భావ్వరపు వెంకటాచార్యులు 8, పోకల సీతన్న 15, చంద్రమౌళి కామేశ్వర్రావు 8, సుంకవిల్లి వెంకట్రాయుడు కుమార్తు వీరన్న 12, వార్కెడిమిల్లి సూరకాజు 10, యీ సీతారామస్వామి 5, తమ్మవపత్యన్నారాయణమూర్తి 5, వానిపిని వెంకన్న 5, పోకల సత్యన్నారాయణమూర్తి 15, పోకలబుల్లి వెంకన్న 4, యీ అచ్చెయ్య కుమార్తు 4, బుల్లి సంకన్న ముక్కిరి అబ్బాయి అనే వీరన్న 5, పాకలబుల్లి వీరాజు 5, పోవ సత్యం 5, పత్తి వీరన్న 5, పెనుమర్తి అబ్బాయి 5, గోకల పర్వయ్య 5, యీ వీరాజు 5, యీ రాన్ని అప్పలరాయుడు 5, సుంకవిలి రాయుడు 4, మన్నా సత్యన్నారాయణమూర్తి 10, సుంకవిల్లి తాతయ్య 4, మూచిపూడి కామయ్య 4, సుంకవిల్లి వీరన్న 1, యీ దొరయ్య 1, యీ దొరయ్య కు. వీరన్న 1, యీ పెదవంకట్రాజు 1, యీ చిన వెంకట్రాజు పా. 1, యీ దొరయ్య కు. వెంకట్రాజు 1, యీ స్వామి 1, యీ పెంటయ్య 1, యీ సూరన్న 1, గంగిరెడ్డి వీరన్న 1, దేవిశెట్టి భూలోకం 1, యర్రంశెట్టి వెంకట్రాజు 1, కద్దిపూడి పెంటయ్య 2, బొడా నంగరాజు 10, సుంకవిలి కుమార్తు పత్యం 2, పోకల సూరయ్య కు. పత్యం 6, యీ పత్యన్నారాయణం 5, పెనుమర్తి అప్పయ్యగార్లు 1, తిదితిరులు 15, మొత్తం 288.

(వీరందరున్నూ రైతులు రైతు కూలీలు)

గణపవరం యువజన కాంగ్రెసువారి కృషి

తాడేపల్లిగూడెం తాలూకా గణపవరం యువజన కాంగ్రెసు అధ్వర్యాన రాయలసీమ క్షామనివారణనిధి స్వీకరణకై శ్రీ యుతులు గొర్లి రాజాలు, లేళ్ళ పి రాస్వామి, పంద్యాల పత్తిరాజు, రాయప్రోలు సుబ్బారావు, చిట్టూరి రామారావు, పి. రామారావు కె. వి. ఎస్. మూర్తి రెడ్డి వి. ఎస్. భూషణరావు, పూర్ణచంద్రరావు, సరపల్లి ఆంజనేయులు పంద్యాల సూర్యనారాయణ రాజుగార్లు యిటీవల 4 గొంజాలు ఆడవికోలను, క్రొవ్విడి భావాయపాలెం, బాపనిల్లి, ఆరేడు, పాందువ్వ గణపవరం గ్రామాలలో పర్యటనచేసి యింతింటికెళ్ళి చిన్న చిన్న విలాళాల మొత్తం రు 400/— లున్నూ, 2 బస్తాల ధాన్యం, 1½ బస్తా బియ్యం సేకరించారు. ఈ విరాళములను ఆంధ్రప్రదేశ కాంగ్రెసు క్షామ నివారణ నిధికి పంపుటకు నిశ్చయించుకొన్నారు.

పొట్టిపాడు గ్రామస్థుల ధాన్య విరాళం

గన్నవరం తాలూకా పొట్టిపాడు గ్రామంలో గ్రామరైతు సంఘం, కమ్యూనిస్టుపార్టీ యాజమాన్యమున రాయలసీమ కరువునిధి 14 బస్తాలు వసూలు చేయబడినది. సదరుధాన్యం కడపజిల్లా రాజంపేట "బిక్షక్షామ నివారణకమిటి" వారికి పంపుటకు ఏర్పాటు చేస్తున్నారు.

తెనాలిలో ఆర్. ఎస్. ఎస. సహాయతా సమితి

తెనాలిలో రాష్ట్రీయ స్వయం సేవకసంఘ అధ్వర్యమున రాయలసీమ సహాయతా సమితి స్థాపింపబడినది.

శ్రీ రామనవమి మహోత్సవసందర్భమున స్వయం సేవకులు డబ్బాలతో నగరమంతటా తిరిగి రు. 137-1-3 వసూలు చేశారు.

చోడవరంలో ఆర్. ఎస్. ఎస్. సహాయసమితి

స్థానిక రాష్ట్రీయ స్వయం సేవక సంఘమువారు 11 వ తేదీ సాయంత్రము వారి కార్యాలయములో సమావేశమై రాయలసీమ కరువుబాధితులకు డబ్బు బట్టలువిరివిగావిరాళములువసూలుచేసి, ఆర్. ఎస్. ఎస్. రాయలసీమ, సహాయతా సమితి అధ్యక్షునిగను, శ్రీ కె. రామకృష్ణరావుగారిని కార్యదర్శిగను శ్రీ కలగర అప్పలరాజుగారిని కోశాధిపతి గను శ్రీ పి. వెంకటరావు ఎన్. నరశింహమూర్తిగార్లను సభ్యులుగను కార్యనిర్వాహక వర్గమును యేర్పరిచి పనిచేయుటకు నిశ్చయించుకొన్నారు.

కృషీకార్ లోక్ పార్టీ క్షామనిధికి 116 రూ. విరాళం

విజయవాడ, ఏప్రిల్ 17: కొరటచేడు గ్రామం యార్లగడ్డ బుచ్చిసాంబగారు క్షామ నిధికై రాయలసీమ క్షామ నివారణ సంఘాధ్యక్షులు శ్రీమతి భారతి రంగాగారికి 116 రూపాయలు సమర్పించారు.

హోటలు యజమానుల సంఘం

మదరాసు, ఏప్రిల్ 19. హోటళ్ల యజమానులు శ్రీ వి. రామనాథ అయ్యర్ అధ్యక్షతత్రింద నిన్న సమావేశమై హోటలు కార్మికులలో ప్రబలివున్న అవిధేయతకు ఆందోళనపడి, తమ ఇబ్బందులుహూర్చి ముఖ్యమంత్రి, డా॥ యు. కృష్ణారావుగార్ల విద్దకు రాయబారం పంపి విన్నవించుకొనుటకు నిశ్చయించారు.

సెంట్రల్ పాలీటెక్నిక్

మదరాసు, ఏప్రిల్ 18. పరిశ్రమల మంత్రి శ్రీ యు. కృష్ణారావుగారు పరిశ్రమలశాఖ డాయంటు డైరెక్టరు శ్రీ పి. గోవిందనాథన్ గారితో కలిసి ఇన్వాళ ఉదయం బాజ్వేలోని సెంట్రల్ పాలీటెక్నిక్‌ను దర్శించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎ. జోరైస్వామి అయ్యర్ మంత్రిగారికి స్వాగతమిచ్చి వివిధ శాఖలను చూపించారు.

కౌన్సిల్‌లో హరిజనప్రాతినిధ్యం

మదరాసు, ఏప్రిల్ 18: సమరంలో లక్షుకుపై ఆంధ్ర హరిజనులు నిరసిస్తున్నారని కౌన్సిలు సులోగాని, శాసనసభలోగాని మరే ప్రజాసంస్థలోగాని వీరికి ప్రాతినిధ్యం లేదని కొట్టివేసి ఆంధ్ర హరిజనులతరపున కె. మోహన్ దాసును లెజిస్లేటివ్ కౌన్సిలుగా నామినేటు చేయవలసిందని బాబూజీ హరిజన సంఘం వారు యిటీవల గవర్నరుగారికి లేఖ వ్రాశారు.

నెల్లూరు జిల్లాలో భారతీదేవి పర్యటన

ఎన్. టి. రామారావుగారికి ఇతరుల తోడ్పాటు వివరం

మద్రాసు, ఏప్రిల్ 20: రాయలసీమ క్షామ పీడితుల సహాయార్థం ఆంధ్రదేశమంతటా సినిమా నటుడు ఎన్. టి. రామారావుగారు, ఈ సందర్భంలో తాము కోరినంతనే తోచిన సహాయం చేసిన వారికి కృతజ్ఞత చేస్తూ ఈ దిగువ వివరాలు తెలుపుతున్నారు.

వినోదా పిక్చర్స్ తరఫున డి. ఎల్. నారాయణగారు చికాగో రేడియో అండ్ టెలిఫోన్ కంపెనివారి ద్వారా శబ్ద విస్తారక పరికరాలను ఏర్పాటు చేయించి దానికైన ఖర్చు భరించారు. రేడియో కంపెనివారు కూడా తక్కువ చార్జి చేశారట. ఇంతేకాక వీరి బృందం సంచారంచేసే ఊళ్ళలో వినోదా వారి "శాంతి" ప్రదర్శింప బడుతుంటే అవాటి వసూళ్ళు వీరివిధికి ఇవ్వడానికి ఏర్పాటు చేశారు.

ప్రకాష్ ప్రొడక్షన్స్ తరఫున కోవెలమూడి సూర్యప్రకాశరావుగారు రంగాలంకరణ పరికరాలనూ. కృష్ణా పిక్చర్స్‌వారు లైటింగ్ పరికరాలనూ, అంజలీ పిక్చర్స్‌వారు ఒక మోటార్ వాన్ ఇచ్చినారు. ఇదిగాక అశ్వనీ పిక్చర్స్‌వారి తరఫున ఈ బృందం వారు సంచారంచేసే ఊళ్లలో "మాయలమారి" ప్రదర్శిస్తుంటే ఒకనాటి వసూళ్లు ఈ నిధికి ఇవ్వ వాగ్దానం చేశారు. రాజ్యం పిక్చర్స్‌వారున్నూ భారతి లక్ష్మీ ప్రొడక్షన్స్ వారున్నూ చేరి ఒక మోటర్ వానున్నూ ఇచ్చారు.

ఈ సంచారంలో వీరు గోపుల్ చంద్ గారు రచించిన "కరువు రోజులు", బుచ్చిబాబుగారు రచించిన "దారిదాపయే దావయ్య" అనే నాటికలు ప్రదర్శిస్తారు. "కరువురోజుల్లో" ఎన్. టి. రామారావు, జి. వరలక్ష్మి, సుమ్మిడి వెంకటేశ్వరరావుగార్లు నటిస్తారు. రెండవ నాటికలో అట్లూరి పుండరీకాక్షయ్య, పేకేటి శివరాం, బాలకృష్ణ, కమలాదేవి, సరోజిని నటిస్తారు. నాటికల అనంతరం ఎస్. ఎస్. రామారావు అనికెట్టి రచించిన పాటలు పాడుతారు. ఏప్రిల్ 20 వ నూడూరుతో ప్రారంభమయే ఈ సంచారం మే 10 వ రేపల్లెతో సమాప్తమౌతుంది.

విజయవాడలోని దుర్గా కళామందిరం ప్రదర్శనార్థం ఉచితంగా ఇచ్చిన 'ఆంధ్రపత్రికా' సంపాదకులు శివలెంక శంభుప్రసాద్ గారికన్నీ, ప్రచారానికి అవసరమైన పోస్టర్లు, కరపత్రాలు ఉచితంగా అచ్చువేసి ఇచ్చిన "ఆంధ్రప్రభ" వారికిని ఎన్. టి. రామారావుగారు ప్రత్యేకంగా తమ కృతజ్ఞత తెలియజేశారు.

ఆంధ్రదేశ సం

భారత నారీ గౌరవ ప్రతిష్టలకు హానికరం

అందాల పోటీపై కూచిపూడి ఆర్య మహిళా సమాజ నిరసన

తెనాలి, ఏప్రిల్ 15. ఈ తాలూకా కూచిపూడి గ్రామంలో 12 వ ఆర్య సమాజ వార్షికోత్సవం 12, 13 తేదీలలో జరిగినది. ప్రతినిత్యం స్త్రీలు పురుషులు సంధ్యా అగ్నికార్యములలో పాల్గొన్నారు. ఆర్యసమాజస్థాపకులు శ్రీమద్దయానందమహర్షి భాగూ చిత్రాన్ని వార్షికోత్సవ ప్రదేశంలో అలంకరించారు. ఓంశౌర్యధ్వజ ప్రతిష్ఠ జరిగింది.

వార్షికోత్సవానికి హైద్రాబాద్ ప్రాంతం నుండి రుద్రదేవ్, కొండారెడ్డి, పండిత సత్యపాల్ మొదలగువారు వచ్చారు. ఆశ్రమ స్థాపకులు పండిత గోపదేవ్ గారు ఆర్యసమాజ సిద్ధాంతాలు, నైతిక మతిప్రాశస్త్యాన్ని గురించి విపులీకరించారు. ప్రభు దివముల రీ వ ఆర్యమహిళా సమాజ వార్షికోత్సవం జరిగింది. యీ సమాజ కార్యదర్శిని శ్రీమతి యలవర్తి సీతారత్నంగారు వార్షికనివేదికను చదివారు. యీ సమావేశంలో అందాల పోటీని నిరసిస్తూ భారత స్త్రీల గౌరవ ప్రతిష్టలకు భంగకరమునిన్ని యువజనులలో అవినీతిని పెంచులకు తోడ్పడు విధానమునిన్ని భారతదేశ స్త్రీలకు గుణశీలము పోటీముచే అందమునియూ, దేశంలో జరుగు యీ సౌందర్య ప్రతియోగితను కూచిపూడి ఆర్యమహిళా సమాజం గర్హించుచున్నదనియు, యీ పద్ధతిని పెంట నే అపులకు తగు ఆందోళన గావింపవలసినదిగా భారత వారిమణులను కోరుతూ తీర్మానించారు. శ్రీమతి వడిమూడి అన్నపూర్ణమ్మ, జాస్తిలుసమ్మ గార్లు తీర్మానాన్ని బలపరుస్తూ ఉపన్యసించారు. తీర్మానము ఆమోదింపబడెను. 12 వ ఆర్యసమాజ వార్షికోత్సవ నివేదికను శ్రీ జాస్తి చెల్లయ్యగారు చదివారు. మాజీమంత్రి శ్రీ కల్లూరి రుద్రమూర్తిగారు కూడా ఉపన్యసించారు. బాలికలచేత కర్రక త్రిసాముప్రదర్శించబడెను. శ్రీ జాషువాకవిగారు కావ్య పఠనము గావించారు. పండితి రుద్రదేవుగారు మానవులలోని భేదభావం కులతత్వం నశించాలన్నారు. పండిత గోపదేవుగారి వందనాలతో సభ ముగింపబడినది.

రేడియో

ఏప్రిల్ 22 మంగళవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వా॥

మ॥ 1 మద్రాసు వలె 1-30 మద్రాసు వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 చిత్రవాణి (రి).

సా॥ 5-30 గుమ్మలూరి వెంకటరమణమ్మ (గాత్రం) 5-50 పుట్లపేరి పోమ యా ఆ ఆ వయొలిన్ 6-10 పాపిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం జయజయప్రియ భారత విశేషాల వ్యవసాయగోష్ఠి ప్రకటనలు దరువు 7 తెలుగున వా॥ 7-15 తాళర (రూపకం) 7-30 సంగీత కచేరి 7-45 అవధానం (వాటిక) రచన యస్. ఆర్ నంది రీ గుమ్మలూరి వెంకటరమణమ్మ (గాత్రం) 8-30 పుట్లపేరి పోమ యా ఆ ఆ వయొలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 పిల్లల స్వాతంత్ర్యం (ఆంగ్ల-వర్గ).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వా॥ 7-30 ఏ జి విశ్వనందం 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 పి. అంబోదర భాగవతార్ (గాత్రం) 1 సుబ్రహ్మణ్యంతో ఇద్దరాంతో వక్క (పాట) కావుదం వేపనట్టే (ప్రవంగం) ఎట పోయుంటివో (పాట) గదుదాచలం (యక్షగానం) 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వా॥ 2-10 హిందీపాటను 2-30 మద్రాసు (ఎ) వలె 4 ఏ యల్. సుబ్బలక్ష్మి గాత్రం 4 30 మద్రాసు (ఎ) వలె

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె 6-20 సాయం సంగీతం (రి). 6-40 గ్రామస్థుల కార్యక్రమం జయజయ ప్రియభారత (గీతం) విశేషాల వ్యవసాయ గోష్ఠి ప్రకటనలు. దరువు. 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం. జానర (రూపకం) 7-30 వాటికరీతులు (ప్రవంగం) 7-45 మద్రాసు (ఎ) వలె 9-15 మన విశ్వకళ్ళు రచన ఎస్ అరుణగిరి 9-30 ఎ ఎస్ అనంతగోపాలన్ (గాత్రం) 10 మద్రాసు (ఎ) వలె.

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఎస్ నాగేశ్వర రావు. 8 ఆంగ్లమున వా॥ 8-15 భజన విద్యాసాగర్ 8-30 ఉర్దూ; కృష్ణమూర్తి జనాన్ 8-45 వాక్ అనౌన్సర్; బాపూరావ్ తోషి 9 ఉర్దూలో వార్తలు.

మ॥ 12-30 గీతసంగీతం (రి) 12-50 మహారాష్ట్రమున వా॥ 1 తుర్తియా (రి) 1-10 కరంజం (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 మహారాష్ట్రమున వా॥ 6 ఆంగ్లమున వా॥ 6-10 పాపిక ప్రకటనలు 6-20 భజన; బాపూరావ్ తోషి 6 25 ఎజి కృష్ణమూర్తి జనాన్ 6-35 గీత విద్యాసాగర్ 6-45 గ్రామసీమ గీతావళి; కె వి చంద్రరావు 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ; మానిక్ అలివృద్ధి; (ప్రవంగం) గీతావళి విశేషాలు మార్కెట్, దరలు, వాతావరణం 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 తుంగభద్ర ప్రదాశ్ (ప్రవంగం) 8-30 బ్యాలీసాయిడి కళ్యాణ్; బాపూరావ్ తోషి 8-45 దత్రాత్రయర్ జహార్ 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 ఎస్. నాగేశ్వరరావు (గాత్రం)

కాంగ్రెసుకన్నా ఎక్కువ ప్రజాప్రాతినిధ్యంగల పార్టీ లేదు

విశాఖజిల్లా కాంగ్రెసు సమావేశంలో అధ్యక్షుని ప్రసంగం

విజయవాడ, ఏప్రిలు 16. "జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ కన్నా ఎక్కువ స్థానాలు సంపాదించినపార్టీ దేశంలో మరొకటి లేదు ఏ ఒక్క ప్రదేశంలోనో కొన్నిస్థానాలు పోగొట్టుకున్నంతే మాత్రాన అది పార్టీకి ఓటమి కాదు" అని నిన్న విశాఖపట్టణంలో జరిగిన విశాఖజిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు శ్రీ బి అప్పారావుగారు "ఎన్నికల అనంతరం జిల్లాలో కాంగ్రెసు స్థితిగతులను" సమీక్షిస్తూ అన్నారు శ్రీ అప్పారావుగారు ఇంకా ఇలా అన్నారు. "రాష్ట్రంలో 157 స్థానాలు సంపాదించిన కాంగ్రెసుకన్నా 60, 80 స్థానాలు సంపాదించిన ఇతర పార్టీలు తమకే ప్రజాప్రాతినిధ్యం వుందని ప్రచారం చేయడం హాస్యాస్పదం. కాంగ్రెసు పదవీవ్యామోహంతో వుందని ప్రచారంచేసే ఇతర రాజకీయపక్షాలన్నీ ఎన్నికలలో పాల్గొనకుండా, పదవులకోసం ప్రాకులాడకుండా వుంటే వారివాదన అంగీకరించేవారమే. కాని కాంగ్రెసుని ప్రతిఘటించిన అన్నిపార్టీలూ కూడా కొద్దో గొప్పో పదవులకోసం ప్రాకులాడుతూ కాంగ్రెసుని పదవీవ్యామోహం అని విమర్శించడం అర్థంలేని దుష్ప్రచారమే అవుతుంది. ఇప్పటివరకూ దేశములో ఏరాజకీయపక్షం కూడా నిజమయిన ప్రజాసేవ చేయలేదు. కేవలం కాంగ్రెసుపై దుష్ప్రచారం, కాంగ్రెసుని అధికారంలోంచి తొలగించడానికి కృషి ఇవే ఇతర పార్టీల ప్రజాసేవ" అన్నారు. జిల్లాలో కాంగ్రెసు ఓటమికి కారణం కాంగ్రెసు వారిలో విద్వేషాలూ, విభేధాలూ పెచ్చు పెరిగిపోవడమేనని అన్నారు. సమావేశానికి జిల్లాలో చాలామంది కాంగ్రెసు కార్యకర్తలు హాజరయారు. సమావేశంలో రాయలసీమ శ్రీమనివారణనిధికూడా వసూలు చేశారు. స్వ వి

బందరు పురపాలక సంఘ సమావేశంలో గలభా

ఛైర్మన్ ప్రవర్తనపట్ల కొందరు కౌన్సిలర్ల అసంతృప్తి

బందరు, ఏప్రియల్ 18. స్థానిక పురపాలక సంఘ సమావేశము నిన్న సాయంకాలము శ్రీ కె. నరసింహారావు చైరుమన్ ఇన్‌చార్జిగారి అధ్యక్షతను జరిగింది. సభ ప్రారంభించినది మొదలు 7 గంటలకు ఆఖరు అయ్యేవరకు, ఏకసమయాన కౌన్సిలరు మాట్లాడటం, కౌన్సిలులో ఏమి తీర్మానిస్తున్నారో తెలియక పోవడం జర్గింది. ఈ గలభా మునిసిపల్ ఆడపిల్లల స్కూలుమార్పు చేయుట గురించిన అంశము వచ్చేటప్పటికి హెచ్చుస్థాయి నందుకొన్నది.

ఎజండా ప్రారంభం కాకముందు ఎగ్జిబ్యూటివ్‌పులమీద, చైరుమన్ మీద అధిక్షేపణ చేయుటకు సభను బాయిదా వేయాలని విరామ ప్రతిపాదనలు వచ్చాయి. అందులో ఆఖరుది చైర్మన్ గారు కౌన్సిలరు పంపిన తీర్మానాలను ఎంతకాలమైనా కౌన్సిలు ఎదుటకు రావనియు, కౌన్సిలుచే నియమింపబడిన కమిటీ సమావేశాలను చైర్మన్ ఇన్‌చార్జిగారు పిలువరనియు, ముఖ్యంగా హోటళ్ళకు లైసెన్సులకు డా. పట్టాభి మార్కెటు విచారణకు పేషన్ కమిటీలు సభలు చేయటం లేదనియు వీటివల్ల కౌన్సిలుకు ఆర్థికంగా నష్టంవచ్చునియు పిట్టన్నిటికి చెర్మన్ గారి ప్రవర్తనపట్ల ఆక్షేపణ తెలుపుటకు సభ 1 నిముషము వాయిదా వేయాలి అనివీటి పన్నింటిని చైర్మన్ త్రోసిపెట్టారు

ఈ సమావేశములో ప్లేగ్రౌండ్ (క్రీడా ఉత్సవాలు) జర్పుటకుగాను మునిసిపల్ వాళ్ళకు కొట్టివేశారు. 10/-ల చొ॥వ రూ. 190/-లను కౌన్సిలు వారు మంజూరు చేశారు

గోదావరిపేటలోయున్న మునిసిపల్ బాలికా పాఠశాలను మరొక చోటికి మార్చమని డైరెక్టరుగారు పంపిన లేఖను విచారణకు వచ్చింది. స్కూలు ఇంటికి అద్దె ఖరారు వారూ 1953 జూన్ వరకు వున్నది. ఇలు ఖాళీ చేసినకారణమూ ప్రకారం అద్దెయునిసిపాలిటీ యిచ్చుకోవలసిందే. కాని కమిషనరుగారూ డైరెక్టరుగారి ఉత్తర్వు ప్రకారం స్కూలు మార్చకపోతే పాఠశాలకు దక్కు రికగ్నిషన్ రద్దు చేయబడునని కౌన్సిలుకు తెలివారు అందుపై సి హెచ్. వి రాఘవరావు గారు బాగా చదువు నంటే మార్చాలని తీర్మానం ప్రతిపాదించారు. దీనికి సవరణగా, ఖరారువారూ ఆ ఇళ్ళను మార్చవద్దనవలె మరొకరు ప్రతిపాదించారు. రాఘవరావుగారి తీర్మానం ఓటుకుపెట్టగా అనుకూలంగా 7, వ్యతిరేకముగా 2 ఓట్లు వచ్చాయి. హోలు కావాలని కోరబడెను హోలు రికార్డుచేయుట ప్రారంభం అవగానే కొంతమంది కౌన్సిలర్లు బాటెంగు హోలు నుండి బయటకు వెళ్ళారు. చైరుమన్ మర్యాదులక్రమంగా కౌన్సిలర్ల చేతు పిలుస్తూ 21 వార్డు కౌన్సిలరు హోలు రికార్డుచేస్తుండగా వీరు రాలేదు అని కౌన్సిలరు తెలు చూశారు. కౌన్సిలరు తీసుకోవాలన్నారు. వారి సేర్లు వినకవచ్చిన తరువాత తేచివేయాల్సి వచ్చింది.

చేనేతబట్ట విడుదల అవశ్యకత

ఆంధ్ర చేనేత కార్యకర్తల సభ తీర్మానాలు

వీయూరు, ఏప్రిల్ 18. చేనేతబట్ట నిల్వలను విడుదల అయ్యేలట్టు చేసి చేనేతవారి నిరుద్యోగ సమస్య తీర్చవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తూ, 13, 14 తేదీలలో యిలల జరిగిన ఆంధ్రరాష్ట్ర చేనేత కార్యకర్తల సమావేశంలో తీర్మానించారు. ఎనిమిదేళ్ళకి, శ్రీకాకుళం, విశాఖ, తూర్పు గోదావరి, ప. గోదావరి కృష్ణా, గుంటూరు, నెల్లూరు, బళ్ళారి జిల్లాలనుండి ప్రతినిధులు వచ్చారు. మెట్ట విరయ్యగారు అధ్యక్షతన సమావేశం జరిగింది. చేనేతవారికి స్వదేశీ పద్ధతిలో తయారుచేసిన 40 నెంబరు నూళ్ళ నేత నష్టపోయేయనీ, ప్రత్తిధరా, ప్రజల కొనుగోలుశక్తి గమనించి, మిల్లులలో నూలు తయారి కట్టలు నిర్ణయించాలనీ తీర్మానించారు రాష్ట్రంలో తయారయ్యే నూలు పథకంగా వినియోగం జరిపే నిమిత్తం మిలులలో త్రైపాక్షిక కమిటీలను వేయాలనీ, జిల్లా తాలూకా పంపకపు కమిటీలను వేసి, ప్రస్తుతం ఉన్న ఇన్ ఫార్మల్ రేషనింగ్ పద్ధతి స్థానే స్థానాలవారి రేషనింగ్ ప్రవేశపెట్టాలనీకూడా తీర్మానించారు. రాయలసీమ, గుంటూరు, నెల్లూరు జిల్లాల మెట్టప్రాంతాలలో ఉన్న చేనేతవారు యితర ప్రజాసీకంతో పాటు ఎంతో బాధపడుచున్నారు. కనుక ప్రభుత్వం చేనేతవారికి మగ్గం 1 కి రు 30/- చొ॥ సహాయం చేయాలనీ, ప్రాథమిక చేనేత సహకార సంఘాలు బట్ట విడుదల కొనందువల్ల తమకు కావలసిన నూలు కొనలేకపోతున్నందున వారికి ఇతోధికంగా బ్యాంకులద్వారా అప్పులిప్పించి సహాయం చేయాలని తీర్మానించారు.

తర్వాత ఈ క్రిందివారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు. పుత్సల సత్యనారాయణగారు (అధ్యక్షుడు) మెట్ల వీరయ్య (పెడన), పసుంజుల కృష్ణయ్య (బళ్ళారి)గార్లు ఉపాధ్యక్షులు, కడుపురాములు (ఏలూరు) గారు ప్రధాన కార్యదర్శి, బండ్ల గరటయ్య (గుంటూరు) పుల్లిగడ్డల వీరన్న (బళ్ళారి)గార్లు సహ కార్యదర్శులు. తూలిక సత్యనారాయణ (శ్రీకాకుళం) చిట్టాడి చిన్నపడాల రామారావు, నూడా నాగలింగం (తూ॥ గోదావరి) వామన ప్రహ్లాద, పూటుకూరి కోటయ్య (ప. గో) ఘంటం శ్రీమన్నారాయణ, యర్రాతి సూంపాణి (కృష్ణా) దొంతు నాగయ్య, గంజి సుపలయ్య (గుంటూరు), దువ్వూరి కోటయ్య, శ్రీ పుత్రారు వెంకట సుబ్బయ్య (నెల్లూరు) గార్లు కార్యవర్గ సభ్యులు.

ఈ సందర్భంలో గారపాటి సత్యనారాయణ (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతను ఒక బహిరంగసభ జరిగింది. పుత్సల సత్యనారాయణగారు ప్రజలంతా జెమోక్రాటిక్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కోరాలన్నారు. బండ్ల గరటయ్య, పుల్లిగడ్డల వీరన్న మెట్ల వీరయ్యగార్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేనేతవారిపై కన్నెర్చిన నిర్లక్ష్యాన్ని ఖండించారు. సత్యనారాయణగారు, మంత్రివర్గ నిర్మాణం విషయంలో గవర్నర్ శ్రీ ప్రకాశ్‌గారు ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధంగా ప్రవర్తించారనీ, ప్రజలంతా జెమోక్రాటిక్ ఫ్రంట్‌ను బలపర్చాలనీ కోరారు. (స్వ వి.)

హేమలతా బట్టలమిల్లు కార్మిక తగాదా

గుంటూరు, ఏప్రిల్ 17: హేమలతా టెక్‌స్టయిల్ మిల్లు మూసివేతను గురించి పార్లమెంటు సభ్యుడు యస్ వి. యల్. నరసింహంగారు గుంటూరు జిల్లా కలెక్టరు పి. పి ఐ. వైద్యశాస్త్రి, మిల్లు అధికారి మద్ది సుదర్శనం (యం. యల్. పి.) గార్లతో చర్చలు జరిపారు. మిల్లువారూ కార్మికులూకూడా మిల్లు నిర్వహణకు సుముఖులుగా చేపున్నారు. గనుక మార్చి 20 నాటి స్థితిగతులు ఏర్పాటుచేసి, అవసరమైతే కొందరు కార్మికులపై నిర్బంధ తీసుకొనే విషయమై వారికి సూచించినట్లు చెప్పారు.

నిన్న సాయంకాలం మిల్లు కార్మికులు ఇక్కడి మిల్లు తెరవాలి కార్మికుల పండరిని పనిలో చేర్చుకొని కార్మికుల నిరుద్యోగం బాపాలి అను వివాదములతో ఈ రేగింపు, గాంధిపార్కులో బహిరంగసభ జరిపి వెంటనే యజమానులు మిల్లు తెరువాలనీ, కార్మికుల నిరుద్యోగం నివారించాలనీ, పనివారందరిని పనిలో చేర్చుకోవాలనీ ఏకగ్రీవంగా తీర్మానించారు (స్వ వి.)

పిలువబడినవుగు లేరు అందునే రికార్డు చేయుటకు పిలు లేదన్నారు పోలు ప్రకారం రాఘవరావుగారి తీర్మానానికి అనుకూలంగాను, వ్యతిరేకంగానూ 5, ఓట్లురాగా, తన కాస్టింగు ఓటును వ్యతిరేకముగా వేస్తున్నానని చెప్పి తీర్మానం చెల్లలేదని చెప్పారు వెంటనే రామకరావుగారు చెయ్యగా గారికి ప్రవర్తనపట్ల ఆక్షేపించుచూ కౌన్సిలు హాలునుండి వెళ్ళిపోయారు అప్పటికి రాత్రి 7 గంటలయింది. ప్రతిపక్షంలోని కౌన్సిలరు జి. నిరీక్షణరావుగారు సభను ముగించేశారు అప్పటివరకూ ఫర్నీచరులో కూర్చుని మాట్లాడుతున్న కౌన్సిలర్లకు సభ వాయిదా వేశారని చెప్పేవరకు తెలియలేదుగదా, ఆకలుగు విన్నతర్వాత తేచివెళ్ళిపోవచ్చింది.

సూలు బట్టల మిల్లు యజమానుల వైఖరి

ప్రభుత్వానికి ప్రగడకోటయ్య గారి విజ్ఞప్తి

చేనేత కార్మిక ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు (యం యల్. ఎ.) బట్టలయంత్రాల యజమానులు ప్రస్తుతం అవలంబిస్తున్న వైఖరిని విమర్శిస్తూ యిలా తెలియచేస్తున్నారు

"నూలు, బట్టల నిల్వలు పెరిగిపోతున్నాయనే సాకుచెబుతూ మిల్లులను కొంతకాలం మూతి వేయకతప్పదని బట్టల యంత్రాల యజమానులు ప్రభుత్వాన్ని, ప్రజలను బెదరింప ప్రయత్నిస్తున్నారు. ఈ బెదరింపులతో మిల్లులకు లాభసాటిగా నూలు, బట్టల ధరలను ప్రభుత్వం నిలబెట్టుతుందని మిల్లు యజమానులు ఆశిస్తున్నారు."

"నూలు, బట్టల నిల్వలు పెరిగిపోయినవని మిల్లు యజమానులు చెప్పడమే తప్ప, వాటి సరఫరాలో ఆభివృద్ధి కనిపించడములేదు. ఉదాహరణకు; గతి జనవరిలో మద్రాస్ రాష్ట్రమునకు సరఫరా అయిన నూలు వేళు 18,906¾, ఫిబ్రవరిలో సరఫరా అయిన వేళ్లు 17,666¾ ఈ అంకెలనుబట్టి చూడగా నూలు, బట్టల నిల్వలు పెరిగిపోతున్నవని మిల్లుయజమానులు ప్రకటిస్తున్న భయాందోళనలు నిరాధారములని, తమ సరఫరులకు లాభపాటి ధరలు రాబట్టుకోవడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నారని ఋజువవుచున్నది."

"నూళ్ల ధరలు పడిపోయినవనే వార్తలు కొన్ని వర్తక కేంద్రాల నుండి ప్రకటితమవుతున్నాయి. నిజానికి చేనేత పరిశ్రమకు విశేషంగా కావలసియున్న నె 20 రు, 80 రు నూళ్ల ధరలు యిప్పటికి కంట్రోలు రేట్లకంటే హెచ్చుగావున్నవి. నె 20 రు పదిపౌనులకట్ట కంట్రోలు రేటు రు 66/లు వుండగా రు 95/లకు బ్లాకుమార్కెట్టులో అమ్ముబడుచున్నది. నె 80 రు పదిపౌనులకట్ట కంట్రోలు రేటు రు 66/లు వుండగా రు 95/లకు బ్లాకుమార్కెట్టులో అమ్ముబడుచున్నది. దేశీయ ప్రత్తితో తయారైన నె 40 రు 10 పౌనులకట్ట కంట్రోలు రేటు రు 24/లు వుండగా, విదేశీ ప్రత్తి కలిసిందనే సాకును చెప్పి కంట్రోలు రేటును రు 40/లుగా నిర్ణయం చేయించుకొని, మితిమీరిన లాభాలను గడిస్తున్న మిల్లులవారికి మాత్రం ప్రస్తుతం ధరల తిన్నదలకలవ ఆశించిన లాభాలు పూర్తిగా రావడములేదు ఆ నూలుధర రు 34/లకు పడిపోయింది. అయినప్పటికి చేనేత పారిశ్రామికులు కట్టకు రు 10/లు ఆదనం చెలించుకుంటున్నారు. పడిపోయిన ప్రత్తి ధరలకనుగుణ్యంగా అన్ని నెంబర్ల నూళ్లధరలను తగ్గించమని చేనేత పారిశ్రామికులు చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం పట్టించుకోనకపోగా, నూళ్ల ఎగుమతులకు అవకాశం కల్పించడము అన్యాయము.

"నూలు, బట్టలధరలను తమకు లాభసాటిగా నిలబెట్టుకోవడానికి మిలులు సాగిస్తున్న కృత్రిమపు ఆందోళనకు ప్రభుత్వం లొంగరాదు. మిలులు మూతివేయడానికే కొందరు మిలు యజమానులు నిర్ణయిస్తే, అట్టి మిల్లులను ప్రభుత్వం స్వాధీనంచేసికొని నడిపించాలి. చేనేత పరిశ్రమకు కావలసిన నెంబర్ల నూలును చాలినంతగా అందచేయుటకు ప్రభుత్వం పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

విశాఖపట్నం పత్రికా విలేఖరుల సమావేశం

విశాఖపట్నం, ఏప్రిల్ 15 స్థానిక పత్రికావిలేఖరుల సమావేశం ఒకటి నేడు మల్లి వరపు సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది. విలేఖరి తెన్నేటి రామమూర్తిగారిని మెచ్చుకుంటూ ఉదయం వలుగురిలో అవసమవ పరిచిన రాణి అంకితం వరసింహారావు కళాశాల ప్రిన్సిపాలు బి. ఎస్ పోమయాజి గారి ప్రవర్తనను విరసిస్తూ ఒక తీర్మానం చేశారు.

సింధియా జాకా శాంధ్ర కార్మికుల సమ్మె సందర్భంలో స్థానిక విలేఖరులు నిజమైన వార్తలు పంపినందుకు, ఒక బహిరంగ సభలో వారిని దూషిస్తూమాట్లాడిన బంకా సుందరంగారి ప్రభుత్వాన్ని గర్హిస్తూ మరో తీర్మానం చేశారు. డాక్టరు సుందరం గారు, తాము ప్రతికా విలేఖరి వృత్తితో జీవిస్తూ, పత్రికా విలేఖరులను ఉపయోగించుకుందామని ప్రయత్నించి, విఫలులై దురాభిమానులయినారని, ఈ మధ్య మద్రాసు పత్రికలకు అవత్యవిమయములనూ, పరువు మర్యాదలకు భంగకరమైన వార్తలనూ పంపారన ఈ విమయము గర్హ్యమనీ కూడా ఆ తీర్మానంలో ఉదహరించారు

ఈ తీర్మానములను రాష్ట్ర జర్నలిస్టుల ఫెడరేషనుకు, అఖిలభారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షులకు పంపుటకు తీర్మానించారు. (స్వ వి)

తూములూరి శివరామయ్య గారి చిత్రపటావిష్కరణ

నెల్లూరు, ఏప్రిల్ 16: నెల్లూరు ఆంధ్రసభ స్థానికులలోని ప్రముఖులు, చిరకాలము సభాధ్యక్షుడుగా పనిచేసిన బలంకరించినవారు కళాభిమానులు న్యాయవాదులునగు శ్రీ తూములూరి వెంకట శివరామయ్యగారి చాయా చిత్రపటావిష్కరణోత్సవము గాడిచిన హరిజన్యోత్తి నుండి గారి ఆ స్థితి తన మొన్నటి రోజున, నెల్లూరు పురమం పౌరులు

బొబ్బరాపేట బందిపోటు కేసు

ముద్దాయిలు 9 మందికిఖైదు శిక్ష

కడప, ఏప్రిల్ 18: బొబ్బరాపేట దొమ్మికేసులో ముద్దాయిలు 9 మందికి తలా 1 సం॥రం కఠినశిక్ష విధిస్తూ కడప సెషన్సు జడ్జీ ఎన్ ఆర్ విశ్వనాథ అయ్యరు గారు తీర్పు చెప్పారు

దూదేకుల మస్తాన్, మరి 8 మంది, 1951 సెప్టెంబర్ 8 వ తేదీ అర్ధరాత్రి రెండుగంటల వేళ పెద్దవటం తాలూకా బొబ్బరాపేట గ్రామంలో బందిపోటు నేరం చేసినట్లు నేర మారోపణ బడింది. ప్రాసిక్యూషన్ వాదం ప్రకారం ఆనాటిరాత్రి, మైనూరయ్య ఆయనభార్య పద్మావతిమ్మగారి పిల్లలు తమయింటి వరండాలో నిద్రిస్తుండగా ఘనూరు 20 మంది ఆయింటికి వచ్చి పెద్ద గలభా లేవదీశారు. ఈ జట్టుకు చెందిన కొద్దిమంది మైనూరయ్య మంచం చుట్టుముట్టి, కాళ్లు చేతులు కట్టి అదిమిపట్టి, యింటి తాళం చెవులు, అలమర తాళంచెవులు యివ్వమని దబాయించి అడిగారు. జట్టులోని మిగతావాళ్లు, బజారులో కాపలా కాస్తున్నారు. పెద్దనినాదాలతోనూ, టపాకాయలు చేల్చి రాళ్లువిసిరి ఆ ప్రాంతంలోని ప్రజలందరిని భయపెట్టి ఎవరూ దగ్గరకు రా హామీంచలేకుండా చేశారు మైనూరయ్య తన భార్య వద్దనుంచి తాళంచెవి తీసుకొని ఇంటి తెలుపు తెరిచాడు. ఈలోగా కొంతమంది పద్మావతిమ్మ వంటిమన్న నగలు వలుచుకొన్నారు. బాకుచూపి భయపెటి ఇనప్పెట్టి తాళంచెవులు పుచ్చుకొని అంతా దోచుకొనివెళ్లిపోయారు. ఇనప్పెట్టిలో చాలా పెండిబంగారు వసువులు ప్రానోట్లు ఉన్నాయి.

రేవ ముద్దాయిలెప్పు, మిగతా ముద్దాయిలంతా నేరస్థులేనని అసెసర్లు అభిప్రాయం వెల్లడించారు. సాక్ష్యాన్ని బట్టి అలాంటి నిరక్షరతకు తావులేదని, అందరు ముద్దాయిలు నేరస్థులేనని సెక్షన్ 411 క్రింద తలా సం॥రం కఠిన శిక్ష విధిస్తూ జడ్జీగారు తీర్పు చెప్పినారు

ఆర్. రంగనాథంగారు రేవముద్దాయి తరపున వాదించారు. మిగతా ముద్దాయిలకు వకీళ్లు లేరు. (స్వ. వి.)

చీరాల కళాశాల స్థితి గతులు

పరిశీలనకు ఆంధ్ర విశ్వకళా పరిషత్ ప్రతినిధి రాక

చీరాల, ఏప్రిల్ 16: స్థానిక కళాశాల స్థితిగతులు పరిశీలనార్థం, ఆంధ్ర విశ్వకళా పరిషత్ ప్రతినిధి ప్రొ॥ జె వెంకటేశ్వర్లుగారు గత సోమవారం ఇక్కడికి వచ్చారు. వారికి వి. ఆర్. యస్. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు శేషుమల్ల రామారావు కాలేజి కమిటీ కార్యదర్శి డాక్టరు పొలప సత్యనారాయణగార్లు స్వాగతమిచ్చారు. కళాశాల వద్ద వెంకటేశ్వర్లుగారికి కాలేజి కమిటీ అధ్యక్షుడు పూటుకూరి రామయ్య (శేష్టి)గారు తదితర కమిటీ సభ్యులు కాలేజి ఉపాధ్యాయ వర్గము వారు స్వాగతమిచ్చారు. ప్రిన్సిపాల్ గారు ప్రస్తుతం కాలేజి ఆవరణలోగల వసతులను, వాటిని విస్తరించడానికి గల అవకాశములను మాపి వివరించారు. తర్వాత అందరూ స్థానిక యస్. ఆర్. పి. మునిసిపల్ హైస్కూలుకు వెళ్లి అక్కడి కాలేజీకియున్న సైన్సు లేబరేటరీ చూశారు. అక్కడి మునిసిపల్ కమీషనర్ షేక్ షరీఫ్‌సాహెబు కొందరు మునిసిపల్ కౌన్సిలర్లు స్వాగతమిచ్చారు. పిమ్మట అందరూ పూటుకూరివారి కాటన్ హౌలుకు వెళ్లి అక్కడి బిజిక్సు, కెమిస్ట్రీ థేబరేటరీలకుగాను పాకల నిర్మాణమును గురించి ఆలోచనలు సలిపారు. తదితర పని పూర్తికాగానే ప్రొ. వెంకటేశ్వరుగారు విజయవాడ వెళ్లారు. కాలేజి దినదినాభివృద్ధి గాంచుచున్నదని వెంకటేశ్వర్లు గారు అభిప్రాయపడినరని తెలియచున్నది.

ఎరువుల లైసెన్సులు

మద్రాసు, ఏప్రిల్ 19 మద్రాసు ఎరువు వ్యాపారుల లైసెన్సింగ ఆర్డరు (1949) ప్రకారం ఇవ్వబడిన లైసెన్సులను 1952-53 సంవత్సరానికి తిరిగి మంజూరుచేయటం 1952 జూన్ ఆఖరు వరకు చేయవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వు నిచ్చింది. జిల్లావారు రుసుం ఇవ్వవక్కరలేదు. లైసెన్సు రుసుం ఇవ్వాలి

దిరంలో వైభవంగా జరిగింది. ఆంధ్ర కేసరి మద్దూరి ప్రజాపార్టీ జాయకుడు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ప్రకాశం పంతులుగారు శ్రీ పరాయయ్యగారి గుణగణాలను శ్లాఘిస్తూ "శ్రీపరాయయ్యగారు నిరపేక్షము, నిరాడంబరములైన సేవాపరాయణుడని" అన్నారు. అధ్యక్షులు వారిసర్వోత్తమరావుగారు ఆదర్శ గృహస్థుడని" కొనియాడారు.

"సత్యవాది ఉదాత్తుడు, సాహిత్యప్రియుడు" అని పండిత దుర్భా సుబ్రహ్మణ్యంగారు ప్రశంసించారు

ఈ ఉత్సవసభకు శివరామయ్యగారు ఆంధ్రమహాసభ ఆహ్వానాన్ని అంగీకరించివచ్చారు

ఈ చిత్రపటమును వంకా లక్ష్మీనారాయణగారు బహూకరించారు. ఆంధ్రసభ కార్యదర్శి సాహిత్యరత్న మాచర్ల రామకృష్ణయ్యగారు ఈ ఉత్సవ సందర్భంలో తాము రచించిన సస్య రత్నాలను చదవ వినిపించారు.



ఇటవల కొత్తవాడ అంతిర్ జిల్లా సూర్యాపేట అటలపోటీలలో రెండవ స్థానాన్ని, గుడివాడ మునిసిపల్ హైస్కూల్ అటల పోటీలో ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థి కాస్పక్ అహమ్మద్.



హెల్సింకీలో జరిగే ఒలింపిక్ పోటీలలో బరువు ఎత్తుపోటీలకు భారతీయుని నిధిగా పెడుతున్న ప్రొఫెసర్ దండిమూడి రాజగోపాల్ ఆసియా శరీర సౌష్టవపోటీలలో ఈయన అగ్రస్థానం వహించి ఉన్నారు.

క్రీడా రంగం

జట్రోల్ కప్ ఫుట్‌బాల్

మద్ర